

# తొలివార్త
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A0357
ప్రజా గళం మా కలం.....
www.tolivaartha.com
www.epaper.tolivaartha.com



**రిపోర్టర్లు కావలెను...**

తొలివార్త తెలుగు దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్చార్జిలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. అనుభవం కలవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించవలసిన నెంబరు : 90108 80040



ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : లింగాల నరేందర్ గౌడ్ సంపుటి : 01 సంచిక : 309 వెల : 4 పేజీలు : 08 బుధవారం 15 - 04 - 2026


# పదేళ్ల విధ్వంసం వందేళ్ల నష్టానికి దారి తీసింది

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- నియోజకవర్గాల పునర్విభజన విషయంలో బీజేపీ కుట్రలు చేస్తోంది
- అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి
- లోయర్ ట్యాంక్ బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన సీఎం
- నియోజకవర్గాల పునర్విభజనవిషయంలో జేపీ కుట్రలు చేస్తోందనివిమర్శ



**తొలివార్త, హైదరాబాద్, ఏప్రిల్ 14 :**
రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రజాపాలన సాగిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. లోయర్ ట్యాంక్ బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి రేవంత్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, తదితర నేతలు పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వాధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. అనంతరం ప్రసంగించారు.పదేళ్ల విధ్వంసం వందేళ్ల నష్టానికి దారి తీసిందని విమర్శించారు. గతంలో చేసిన అప్పులు చెల్లిస్తూ తప్పులు సరిదిద్దుతూ పాలన సాగిస్తున్నామని అన్నారు. గత సర్కారు - మిగతా 2 లో

# ఆర్టీసీ సమ్మె వద్దు

- ఆర్టీసీ సమస్యలను పరిష్కరించుకుందాం దామన్న..పొన్నం ప్రభాకర్
- కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్న పొన్నం
- 1,134 కారుణ్య నియామకాలను పూర్తి చేశామని వెల్లడి
- పీఆర్సీ పరిశీలనలో ఉందన్న మంత్రి



**తొలివార్త, హైదరాబాద్, ఏప్రిల్ 14 :**
ఆర్టీసీ సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ప్రస్తుత పరిస్థితుల్లో సమ్మెకు వెళ్లడం సరైన నిర్ణయం కాదని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. కార్మికుల సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.గత ప్రభుత్వ బకాయిలైన పీఎఫ్ (రూ. 600 కోట్లు), సీసీఎస్ (రూ. 300 కోట్లు)లను భారీగా తగ్గించామని... 2,978 కొత్త బస్సులను ప్రవేశపెట్టామని తెలిపారు. 1,134 కారుణ్య నియామకాలు పూర్తి చేశామని, కొత్త ఉద్యోగాల భర్తీ తుది దశలో ఉందని వెల్లడించారు. ఇటీవల 2.1% డీఏ అమలు చేశామని, పీఆర్సీ పరిశీలనలో ఉందని పేర్కొన్నారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల 90కి పైగా డిపోలు లాభాల్లో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనంపై ఉన్నత స్థాయి కమిటీ అధ్యయనం చేస్తోందని వివరించారు.విలీనం, యూనియన్ల గుర్తింపు మినహా మిగిలిన అన్ని అంశాలపై చర్చలకు తన తలుపులు ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయని మంత్రి హామీ ఇచ్చారు. ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని కార్మికులు సమ్మె ఆలోచన విరమించుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వం 'సంస్థ పరిరక్షణ–ఉద్యోగుల సంక్షేమం–ప్రయాణికుల సౌలభ్యం' అనే లక్ష్యంతో పనిచేస్తోందని తెలిపారు.తమ డిమాండ్లు - మిగతా 2 లో


2 లో

## కాంగ్రెస్ వైఫల్యాలపై పోరాట కార్యాచరణ

- కేటీఆర్ కీలక ప్రకటన
- ఏప్రిల్ 20న కేసీఆర్ అధ్యక్షతన జగిత్యాలలో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు కేటీఆర్ వెల్లడి
- ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించబోతున్నట్లు ప్రకటన
- మే, జూన్ నెలల్లో ప్రత్యేక పోరాటాలను ప్రారంభించనున్నట్లు వెల్లడి

# 70 సమీకృత గురుకుల పాఠశాలలకు శ్రీకారం

- తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్న పొంగులేటి
- ప్రత్యేక కల్లూరు నియోజకవర్గం ఏర్పాటు డీలిమిటేషన్ పై ఆధారపడి ఉంటుందని వ్యాఖ్య



**తొలివార్త, హైదరాబాద్, ఏప్రిల్ 14 :**
రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గం, కల్లూరు మండలం చెన్నూరులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మొదటి విడతలో 70 నియోజకవర్గాల్లో రూ. 200 కోట్లతో ఈ సమీకృత గురుకుల పాఠశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని మంత్రి వెల్లడించారు. ఈ ప్రాజెక్టులు కేవలం శిలాఫలకాలకే పరిమితం కాకుండా, నిర్ణీత సమయంలోగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.కల్లూరును ప్రత్యేక నియోజకవర్గంగా మార్చడం అనేది కేంద్ర ప్రభుత్వం చేపట్టే నియోజకవర్గాల పునర్విభజన సమీకరణలపై ఆధారపడి ఉంటుందని వివరించారు. సత్తుపల్లి ప్రాంతంలో మూడు పెద్ద ఆసుపత్రులు ఏర్పాటు చేయబోతున్నామని, పెండింగ్‌లో ఉన్న ఆసుపత్రుల నిర్మాణాలను పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతామని ప్రకటించారు.ఆర్థిక సవాళ్లు ఎదురైనా రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 బోనస్ వంటి పథకాలకు, విద్య, వైద్యానికి తమ - మిగతా 2 లో

# అమెరికాలో భూప్రకంపనలు

- ఇళ్ల నుంచి పరుగులు తీసిన ప్రజలు
- అమెరికాలోని నెవాడా రాష్ట్రంలో బలమైన భూకంపం
- రిక్టర్ స్కేలుపై 5.7గా నమోదైన తీవ్రత
- సిల్వర్ స్ప్రింగ్స్ సమీపంలో భూకంప కేంద్రం


2 లో

## 20 ఏళ్లు వర్సెస్ 5 ఏళ్లు


2 లో

- అమెరికా ఇరాన్ ల అణు చర్చల్లో వీడని చిక్కుముడి"
- అణు కార్యక్రమాలపై 20 ఏళ్ల నిషేధానికి అమెరికా ప్రతిపాదన
- 5 ఏళ్ల వరకైతే ఓకే అంటూ అంగీకారం తెలిపిన ఇరాన్
- పశ్చిమాసియాలో పెరుగుతున్న యుద్ధ వాతావరణం

## మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతివ్వండి

- ఏపీలోని అన్ని పార్టీలకు సీఎం చంద్రబాబు లేఖ
- మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు కోరుతూ సీఎం చంద్రబాబు లేఖ
- రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు, ఎంపీలకు కీలక విజ్ఞప్తి
- 2029 ఎన్నికల నుంచే 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని పిలుపు



**తొలివార్త, అమరావతి, ఏప్రిల్ 14 :**
చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన 'నారీ శక్తి వందన్ అధినియం'పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ముందడుగు వేశారు. ఈ చారిత్రక బిల్లుకు సంపూర్ణ మద్దతు కూడగట్టే లక్ష్యంతో ఆయన రాష్ట్రంలోని అన్ని - మిగతా 2 లో




# దేశంలోనే తొలి క్వాంటం ఫెసిలిటీ సెంటర్

- ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- అమరావతిలో ప్రారంభమైన దేశంలోని తొలి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీలు
- భవిష్యత్తులో ఏఐ, క్వాంటం రంగాలకు అమరావతి హబ్‌గా మారుతుందన్న నిపుణులు
- దేశీయంగా క్వాంటం హార్డ్‌వేర్ తయారీ, ధ్రువీకరణలో ఈ కేంద్రాలు కీలకం
- నేషనల్ క్వాంటం మిషన్‌లో భాగంగా పూర్తి స్వదేశీ టెక్నాలజీతో ఏర్పాటు

**తొలివార్త, అమరావతి, ఏప్రిల్ 14 :**
అద్భుత ఘట్టానికి అమరావతి వేదికైంది. దేశంలోనే తొలి క్వాంటం ఫెర్టిలిటీ సెంటర్‌ను సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. క్వాంటం టెస్ట్ రిఫరెన్స్ ఫెసిలిటీ కలిగిన తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ అవతరించిందని కొనియాడారు. అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలోని 1ఎస్ ఓపెన్ యాక్సెస్ క్వాంటం ఫెసిలిటీ సహా, మేధా టవర్స్ లోని 1 క్యూ క్వాంటం ఫెసిలిటీని ముఖ్యమంత్రి ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఎస్ఆర్ఎం నుంచి మేధా టవర్స్‌లోని టెస్ట్‌బెడ్‌ను - మిగతా 2 లో


2 లో

## ఆంధ్రప్రదేశ్ పోలీసులకు తీపికబురు

- ఇకపై పుట్టినరోజు, పెళ్లిరోజున ప్రత్యేక సెలవు
- అన్ని ర్యాంకుల సిబ్బందికి ఈ సెలవులు వర్తింపజేయాలని డీజీపీ ఆదేశం
- పదవీ విరమణ చేసిన ఉద్యోగుల పెన్షన్ ప్రతిపాదనల ప్రక్రియలో మార్పులు
- మే 1 నుంచి పెన్షన్ దరఖాస్తులు ఆన్‌లైన్‌లోనే సమర్పించాలని ఉత్తర్వులు

# 543 నుంచి 850కి పెరగనున్న లోక్ సభ స్థానాలు

- నియోజకవర్గాల పునర్విభజన
- ఈ నెల 16న పార్లమెంటులో పునర్విభజన, మహిళ రిజర్వేషన్ బిల్లులు
- బిల్లులకు సంబంధించి ఎంపీలకు సమాచారం
- రాష్ట్రాల్లో 815 వరకు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 35 వరకు సీట్లు పెరిగే అవకాశం



**తొలివార్త, ఢిల్లీ, ఏప్రిల్ 14 :**
నియోజకవర్గాల పునర్విభజన బిల్లు ప్రకారం, లోక్ సభ సీట్లు 543 నుంచి 850కు పెరిగే అవకాశం ఉంది. ఈ నెల 16న నియోజకవర్గాల పునర్విభజన బిల్లు, మహిళా రిజర్వేషన్ బిల్లులను పార్లమెంటులో ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకు సంబంధించి పార్లమెంటరీ వ్యవహారాలశాఖ ఎంపీలకు సమాచారం ఇచ్చింది. బిల్లులకు సంబంధించిన ప్రతులను పంపించింది.పునర్విభజన బిల్లు ప్రకారం రాష్ట్రాల్లో 815 వరకు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 35 వరకు స్థానాలు పెరిగే అవకాశముంది. దీనితో లోక్ సభ స్థానాలు 543 నుంచి 850కి చేరవచ్చని అంచనా ఉంది. లోక్ సభలో బిల్లు ఆమోదం పొందిన తర్వాత కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్స్ కమిషన్‌ను ఏర్పాటు చేసి సీట్ల పెంపు కార్యక్రమాన్ని వేగంగా పూర్తి చేసి 2029 ఎన్నికల్లో అమలు చేయాలని భావిస్తోంది.సీట్ల పెంపు తర్వాత దామాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు కూడా పెరుగుతాయి. జనగణన తర్వాత వచ్చిన లెక్కల ఆధారంగా రిజర్వేషన్ ఉంటుంది. అన్ని రాష్ట్రాల్లో సగటున లోక్ సభ, అసెంబ్లీ సీట్లను 50 శాతం పెంచాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. - మిగతా 2 లో

తొలివార్త
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A0357
ప్రజా గళం మా కలం.....
www.tolivaartha.com
www.epaper.tolivaartha.com



# సంపాదకీయం

## కొత్త గాలి



పశ్చిమాసియా మొదలుకొని ప్రపంచం నలుమూలల నుంచీ దుర్వార్తలే వింటున్న అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు ఇది మరో పిడుగుపాటు. పదహారేళ్లుగా హంగేరిని ఏకచ్ఛత్రాధిపత్యంగా ఏలుతున్న కన్సర్వేటివ్ జాతీయవాది, ప్రధాని విక్టర్ ఒర్బాన్ ఘోరంగా ఓటమిపాలయ్యారు. 199 స్థానాలున్న పార్లమెంటుకు ఆదివారం జరిగిన ఎన్నికల్లో ఆయన పార్టీ ఫిడెస్‌కి కేవలం 55 స్థానాలు మాత్రమే రాగా, ఆయన్నుంచి విడిపోయి, మధ్యేవాద మితవాద పక్షం టీసా పార్టీని స్థాపించిన పీటర్ మాజార్‌కు అనూహ్యంగా 138 స్థానాలు లభించాయి. తీవ్ర మితవాద పక్షం అవర్ హోంల్యాండ్‌కు 6 దక్కాయి. తుది ఫలితాలు అధికారికంగా ప్రకటించాల్సివుంది. ఎన్నికల సంఘం మొదలుకొని న్యాయవ్యవస్థ, మీడియా వరకూ అన్నిటినీ అధీనంలోకి తెచ్చుకుని తిరుగులేని అధికారం చలాయిస్తున్న ఒర్బాన్ ఓటమిని ఎవరూ ఊహించలేదు. ఆయనపై ప్రజానీకంలో తీవ్ర వ్యతిరేకత ఉన్నదని స్వతంత్ర సర్వే సంస్థలు చెప్పినా ఎవరూ నమ్మలేదు. టీసా పార్టీ దాదాపు 6 శాతం పాయింట్ల ఆధిక్యత తెచ్చుకుంటేనే కనీసం సాధారణ మెజారిటీ కూడా అసాధ్యమని కొన్ని మీడియా సంస్థలు చెప్పగా... అధికార పార్టీకన్నా టీసా పది పాయింట్లు వెనకబడివుందని ప్రభుత్వ అనుకూల మీడియా ఢంకా బజాయించింది. ఈ ఎన్నికల సందర్భంగా హంగేరి ఏమాత్రం పొంతనలేని రెండు భిన్న ప్రపంచాలు చూసింది. అధికారపక్షం వైపు మొగ్గే ప్రపంచం ఒర్బాన్ మరో నాలుగేళ్లు ఏలబోతున్నారంటూ మోత మోగించింది. అందులో మీడియా సంస్థలూ, సామాజిక మాధ్యమాలూ, 'సాధారణ పౌరులూ' ఉన్నారు. అటు పీటర్ మజార్‌ను సమర్థించే ప్రపంచం అందుకు భిన్నమైన విశ్లేషణలు చేసింది. ఈ రెండింటిలో ఏదో ఒకటి మాత్రమే 'నిజమైన ప్రపంచం' అయివుంటుందని అందరికీ తెలుసు. సోమవారం ఓట్ల లెక్కింపు తర్వాత 'నకిలీ ప్రపంచం' బట్టబయలైంది. ఒర్బాన్ హంగేరికి మాత్రమే పరిమితమైన సాధారణ నాయకుడు కాదు. ఆయన్ను అధికార పీఠం ఎక్కించిన ఫార్ములా దేశదేశాల నాయకులకూ శిరోధార్యంగా మారింది. సంప్రదాయవాదాన్నీ, జాతీయవాదాన్నీ నెత్తికెత్తుకుని ప్రజల భావోద్వేగాలను ఉచ్ఛస్థితికి తీసుకెళ్లటం ఎలాగో ఒర్బాన్ నేర్పారు. అమెరికాకు మాత్రమే కాదు... ప్రపంచానికంతకూ పెను సమస్యగా మారిన ట్రంప్ ఆయన స్ఫూర్తితోనే మాగా (మళ్లీ అమెరికాను మహోన్నతం చేద్దాం) ఉద్యమానికి అంకురార్పణ చేశారు. ఒర్బాన్‌కు ట్రంప్, పుతిన్ సన్నిహితులు. వారిద్దరి మాదిరే ఈయూతో వైరం. ఒర్బాన్ మార్కు ఏలుబడికి ఇంటా బయటా శత్రువులు అవసరం. వారు ఈయూ, కమ్యూనిస్టులు, వలసదారులు, శతకోటీశ్వరుడు, దాత జార్జి సోరోస్ ఎవరైనా కావొచ్చు. అభద్రతా భావన కూ. విదేశీ బెడదకూ, సమాజంలోని నైతిక పతనానికీ, ఇతరత్రా ప్రమాదాలకూ సర్వరోగ నివారిణి తాను మాత్రమేనని ఒర్బాన్ పదహారేళ్లపాటు నమ్మించగలిగారు. 'సూపర్ మెజారిటీ' వచ్చినా పాలనపై పూర్తిస్థాయి పట్టు సంపాదించటం టీసా పార్టీకి అంత సులభం కాదు. ఎందుకంటే సకల అధికార వ్యవస్థలూ ఒర్బాన్ అనుకూలురతో నిండివున్నాయి. ఆర్థిక సంస్థలూ, అధికార యంత్రాంగం, ఎన్నికల సంఘం, అవినీతి నిరోధక విభాగం వగైరాలన్నీ ఆయన మనుషుల చెప్పుచేతల్లో నడుస్తున్నాయి. ఈయూ నుంచి బయటికొస్తేనే సకల సమస్యలూ పరిష్కారమవుతాయని ఆయన చెప్పిన మాటలు విశ్వసించబట్టే ఆర్థికంగా అధోగతిలోవున్నా జనం నమ్మారు. ఒర్బాన్ అనుకూల వ్యాపార సంస్థలు మాత్రమే లాభార్జనతో కళకళలాడాయి. నిరుద్యోగం పదేళ్ల రికార్డును అధిగమించింది. నిరుడు ఆర్థిక వృద్ధి 0.4 శాతం. కొన్నేళ్లుగా కష్టాల్లోవున్న పోలెండ్ సైతం 3.6 వృద్ధి రేటు సాధించగా... బల్గేరియా, రుమేనియా సైతం మెరుగ్గా ఉన్నాయి. ఇక అవినీతిలో హంగేరిది అగ్రస్థానం. ఇరాన్ శాంతి చర్చలకన్నా ముందు, ఒర్బాన్ గెలుపుకోసం అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ హంగేరి వెళ్లి ప్రచారం చేశారు. కానీ ఇరాన్ శాంతి చర్చల మాదిరే, ఒర్బాన్ కూడా కుప్పకూలారు. ఆయన ఓటమితో ఈయూ దేశాలు పండగ చేసుకుంటున్నాయి. హంగేరి ప్రజలు తమతోనే ఉన్నారని సంబరపడుతున్నాయి. కానీ అధోగతిలోవున్న హంగేరికి అందరూ ఆపన్న హస్తం అందించటం అత్యవసరం.

# దేశంలోనే తొలి క్వాంటం ఫెసిలిటీ సెంటర్



**మొదటిపేజీ తరువాయి** – సీఎం వర్చువల్‌గా ప్రారంభించారు. ఎస్ఆర్ఎం యూనివర్సిటీ, గన్నవరం మేధా టవర్స్‌లో 2 వేర్వేరు క్వాంటం కంప్యూటర్ టెస్ట్ బెడ్స్ ఏర్పాటయ్యాయి. టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ సహా ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్, డీఆర్డీఓ లాంటి సంస్థలు సహకారంతో క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీల ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి నేషనల్ క్వాంటం మిషన్ సహా, ఐఐటీ ప్రొఫెసర్లు, క్వాంటం రంగంలోని పరిశోధనలు చేస్తున్న శాస్త్రవేత్తలు, క్వాంటం ఇన్నోవేషన్ స్టార్టప్‌ల ప్రతినిధులు, రీసెర్చ్ స్కాలర్లు, నిపుణులు హాజరయ్యారు. ఏపీలోని వివిధ యూనివర్సిటీలు, కాలేజీల నుంచి వర్చువల్‌గా దాదాపు 1.5 లక్షల మందికి పైగా విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. ఈ రెండు క్వాంటం టెస్ట్ బెడ్స్ ద్వారా క్వాంటం కంప్యూటింగ్ ఉపకరణాలను పరీక్షించేలా సదుపాయమని సీఎం అన్నారు. ఈ రెండు కంప్యూటర్ల ఆవిష్కరణతో దేశంలోనే క్వాంటం టెస్ట్ రిఫరెన్స్ ఫెసిలిటీ కలిగిన తొలి రాష్ట్రం ఏపీ అని వెల్లడించారు. వీటితో క్వాంటం కంప్యూటర్ హార్డ్‌వేర్‌ను పరీక్షించి సర్టిఫై చేసే సామర్థ్యాన్ని అమరావతి క్వాంటం వ్యాలీ సమకూర్చుకుందని తెలిపారు. ఈ రెండు చోట్లా మైనస్ 273 సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రతలో పనిచేసే క్వాంటం కంప్యూటర్ టెస్ట్ బెడ్‌లు ఏర్పాటు చేశారు. క్వాంటం కంప్యూటర్ ఉపకరణాల తయారు చేసే కంపెనీలు, పరిశోధకులు, విద్యార్థులు, నిపుణులకు క్వాంటం టెస్ట్ బెడ్స్ ఉపయోగపడేలా ఉంటాయని వెల్లడించారు.

**డిసెంబరు నుంచి క్వాంటం వ్యాలీ ప్రారంభం:** రాష్ట్రంలోని 45 లక్షల మందిని ఏఐ, క్వాంటం, వైజర్ డేటా సెక్యూరిటీలో నిపుణులుగా మారుస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సాంకేతికతను అనుసరించటం కాకుండా దానిని ఆవిష్కరించే స్థాయికి ఏపీ ఎదిగేలా ప్రోత్సహిస్తున్నామని వెల్లడించారు. ప్రతీ పౌరుడికీ ఏఐ లాంటి సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. డిసెంబరు నుంచి అమరావతిలో క్వాంటం వ్యాలీ కూడా ప్రారంభం అవుతుందని తెలిపారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్‌తో పాటు ప్రతీ 1000 మందికి ఒక స్టార్టప్‌ను తీసుకురావాలని ఆలోచన చేస్తున్నట్లు సీఎం వెల్లడించారు. ఆర్టీఐహెచ్ ద్వారా స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను ప్రోత్సహిస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. ఐఐటీ చెన్నై, ఐబీఎం సంస్థల భాగస్వామ్యంతో లక్షలాది మందిని క్వాంటం రంగంలో నిపుణులుగా తీర్చిదిద్దుతున్నామని స్పష్టంచేశారు. కొత్త సంస్థలు, నైపుణ్యం, క్వాంటం మౌలిక సదుపాయాలతో భవిష్యత్తును నిర్మిస్తున్నామని అన్నారు. ఔషధాల ఆవిష్కరణ, వ్యవసాయ ఉత్పాదకత, రక్షణ పరిశోధన, లాజిస్టిక్స్ లాంటి రంగాల్లో వినూత్న ఆవిష్కరణలు వస్తాయని ఆశాభావం వ్యక్తంచేశారు. డిజిటల్ లావాదేవీలు మరింత సురక్షితంగా మారే అవకాశం ఉందన్నారు. క్లైమేట్ మోడలింగ్ లాంటి అంశాలను చేపట్టవచ్చునని అభిప్రా యపడ్డారు. క్రయోజనిక్స్, ఫ్యాబ్రికేషన్, యాంప్లిఫైడ్ రీసెర్చ్‌లలో విస్తృతంగా ఆవిష్కరణలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ పోలీసులకు తీపికబురు



**మొదటిపేజీ తరువాయి** – విధి నిర్వహణలో నిరంతరం తలమునకలై ఉండే ఏపీ పోలీసులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక తీపికబురు అందించింది. పండగలు, పబ్బాలకు దూరంగా, కుటుంబ వేడుకలకు హాజరుకాలేక తీవ్రమైన ఒత్తిడితో పనిచేసే సిబ్బందికి ఊరటనిచ్చేలా కీలక నిర్ణయం తీసుకుంది. పోలీసులు తమ వ్యక్తిగత జీవితానికి ప్రాధాన్యత ఇచ్చేలా, వారి పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవం రోజున ప్రత్యేక సెలవు మంజూరు చేయాలని డీజీపీ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. కానిస్టేబుల్ స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు అన్ని ర్యాంకుల వారికి ఈ నిబంధన వర్తిస్తుందని స్పష్టం చేశారు. ఈ మేరకు రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అన్ని జిల్లాల ఎస్పీలకు, పోలీస్ విభాగాల అధిపతులకు ఆదేశాలు పంపారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే తప్ప, సిబ్బంది కోరిన వెంటనే ఈ ప్రత్యేక సెలవును మంజూరు చేయాలని ఆయన స్పష్టంగా సూచించారు. ఈ విషయంలో ఎలాంటి జాప్యం జరగకూడదని, సెలవు మంజూరు చేయడం తప్పనిసరి అని ఆదేశాల్లో పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు తమ కుటుంబ సభ్యులతో గడిపే సమయం చాలా తక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో వారి జీవితంలో ముఖ్యమైన ఈ రెండు రోజుల్లోనైనా కుటుంబంతో సంతోషంగా గడిపేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రత్యేక సెలవుల ద్వారా సిబ్బంది మానసికంగా ఉల్లాసం పొంది, విధుల్లో మరింత ఉత్సాహంగా పాల్గొంటారని ఉన్నతాధికారులు ఆశిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయంపై పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**పెన్షనర్లకు కొత్త నిబంధన**

మరోవైపు పదవీ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్ ప్రతిపాదనలకు సంబంధించి ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. ఇప్పటివరకు కొనసాగుతున్న ఫిజికల్ (మాన్యువల్) పద్ధతిలో పెన్షన్ ప్రతిపాదనలను సమర్పించేందుకు ఈ నెల 30వ తేదీ వరకు మాత్రమే అవకాశం కల్పించారు. మే 1వ తేదీ నుంచి రిటైర్డ్ ఉద్యోగులు తప్పనిసరిగా 'నిధి' పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే తమ దరఖాస్తులను సమర్పించాలని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూశ్ కుమార్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతివ్వండి



**మొదటిపేజీ తరువాయి** – రాజకీయ పార్టీల అధ్యక్షులకు, లోక్‌సభ, రాజ్యసభ సభ్యులకు మంగళవారం లేఖ రాశారు. రాబోయే 2029 ఎన్నికల నుంచే ఈ రిజర్వేషన్లు అమల్లోకి తీసుకురావాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్షను అందరూ కలిసికట్టుగా బలపరచాలని తన లేఖలో చంద్రబాబు గట్టిగా విజ్ఞప్తి చేశారు. ఈ నెల 16న పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లును ప్రవేశపెట్టడం భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఒక చారిత్రక మైలురాయిగా నిలిచిపోతుందని చంద్రబాబు తన లేఖలో అభిప్రాయపడ్డారు. "మహిళా రిజర్వేషన్ బిల్లుపై విస్తృతంగా చర్చలు జరిగాయి. త్వరితగతిన ఈ చారిత్రక చట్టం అమల్లోకి రావాలన్న ఏకాభిప్రాయం కూడా నాడు వ్యక్తమైంది. ఇందులో భాగంగా 2029లో జరిగే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల నుంచే మహిళా రిజర్వేషన్లు అమలు కావాలన్న ప్రధాని నరేంద్ర మోదీ గారి ఆకాంక్షకు మనందరం మద్దతు పలుకుదాం" అని ఆయన కోరారు. ఈ అంశం రాజకీయాలకు అతీతమైనదని, దేశ గౌరవానికి సంబంధించిన విషయమని చంద్రబాబు స్పష్టం చేశారు. "మహిళా రిజర్వేషన్ పై అంతా ఒకే స్వరం వినిపించాలని ఆడబిడ్డల తరుపున బాధ్యతతో ఈ లేఖ రాస్తున్నాను. మన ఇంటి ఆడబిడ్డలను, మన దేశ మహిళలను గౌరవించుకునే ఈ అవకాశాన్ని మనందరం అదృష్టంగా భావిద్దాం. ఈ పవిత్ర ఘట్టంలో భాగస్వామి అయ్యే సందర్భాన్ని ఎవరూ వదులుకోవద్దు" అని ఆయన హితవు పలికారు. ప్రతీ పార్టీ, ప్రతీ ఎంపీ ఈ చారిత్రాత్మక నిర్ణయంలో తమదైన ముద్ర వేయాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కిచెప్పారు. ప్రభుత్వంలో, పరిపాలనలో, చట్టసభల్లో మహిళల భాగస్వామ్యం పెరిగినప్పుడే నిజమైన ప్రగతి సాధ్యమవుతుందని తాను బలంగా విశ్వసిస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. 'నారీ శక్తి వందన్ అధినియమ్' కేవలం మహిళా సాధికారతకే కాకుండా, యావత్ దేశ ఉన్నతికి దోహదపడుతుందని పేర్కొన్నారు. భరతమాతను పూజించే మన దేశంలో, నారీ శక్తికి వందనం పలికే ఈ గొప్ప క్షణాలకు 140 కోట్ల మంది భారతీయులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ చారిత్రాత్మక విజయాన్ని చేకూర్చడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్రధాని మోదీని, కేంద్ర ప్రభుత్వాన్ని సమష్టిగా బలపరచాలని చంద్రబాబు తన లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.

# పదేళ్ల విధ్వంసం వందేళ్ల నష్టానికి దారి తీసింది



**మొదటిపేజీ తరువాయి** – పాలనతో పోలిస్తే ఈ ప్రజా ప్రభుత్వంలో దళితులకి అత్యంత ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజన విషయంలో బీజేపీ కుట్రలు చేస్తోందని విమర్శించారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**పేదలకు నాణ్యమైన విద్య కోసం :** సమాన అవకాశాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడపవచ్చని అంబేద్కర్ మార్గదర్శనం చేశారని రేవంత్ రెడ్డి అన్నారు. గాంధీ, అంబేద్కర్ దేశానికి రెండు కళ్ల లాంటివారని కొనియాడారు. రక్తం చిందకుండా యుద్ధం గెలవచ్చని గాంధీ నిరూపించారని, బలమైన దేశంగా భారత్ ఎదగడానికి అంబేద్కర్ కృషి చేశారని పేర్కొన్నారు. ప్రజల కలలు సాకారం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. పేదలకు నాణ్యమైన విద్య కోసం గతంలో లేని విధంగా చర్యలు చేపట్టామని, తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్ మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, గతంలో చేసిన అప్పులు, తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నామని, పదేళ్ల విధ్వంసం వందేళ్ల నష్టానికి దారి తీసిందని వెల్లడించారు.

**తెలంగాణ రాష్ట్రానికి తీరని నష్టం :** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందిందని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ బిల్లును లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయని ఆరోపించారు. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారని, దక్షిణాదిన కుటుంబ నియంత్రణ వల్ల జనాభా తగ్గి సీట్లు కోల్పోయే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాల్లో దామాషా ప్రకారం 50 శాతం సీట్లు పెంచుతా మన్నారని తెలిపారు. కేంద్రం ఆదేశాలు పాటించి జనాభా నియంత్రణ పాటిస్తే నష్టం చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రానికి తీరని నష్టంపై అభ్యంతరం లేవనెత్తామని స్పష్టం చేశారు.

**దక్షిణాది రాష్ట్రాలపై రాజకీయ కుట్ర :** కేంద్ర నిబంధనలు పాటిస్తే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తారా సీఎం ప్రశ్నించారు. దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు పెంచుకోవడంపై పోరాడాలని పిలుపునిచ్చారు. రాజ్యాధికారమే అంతిమ లక్ష్యమని అంబేద్కర్ చెప్పారని, రాజ్యాధికారం సాధించాలంటే సీట్ల సంఖ్య పెరగాలని డిమాండ్ చేశారు. దక్షిణాది రాష్ట్రాలపై రాజకీయ కుట్ర జరుగుతోందని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ చేసి చూపిన రాష్ట్రం తెలంగాణ అని, జనగణనతో పాటు కులగణన చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని వివరించారు.

# కాంగ్రెస్ వైఫల్యాలపై పోరాట కార్యాచరణ



**మొదటిపేజీ తరువాయి** – వచ్చే అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ తన భవిష్యత్ కార్యాచరణను ప్రకటించింది. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కాంగ్రెస్ ప్రభుత్వంపై రాబోయే పోరాటాల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఏప్రిల్ 20న జగిత్యాలలో నిర్వహించే బహిరంగ సభకు పార్టీ అధినేత కేసీఆర్ హాజరుకా నున్నారని కేటీఆర్ తెలిపారు. అనంతరం ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చబోతున్నట్టు వెల్లడించారు. మే, జూన్ నెలల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటాలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యలపై తొలుత దృష్టి సారించబోతున్నట్లు స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకులు ఎన్నికల సమయంలో ఇచ్చిన డిక్లరేషన్లను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని ఆయన విమర్శించారు. ఏయే ప్రాంతాల్లో ఏయే హామీలు ఇచ్చారో, తిరిగి అదే ప్రాంతాల్లో సభలు పెట్టి ప్రజలకు వాస్తవాలను వివరిస్తామని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ కేవలం రాజకీయాల కోసమే వాడుకుందని మండిపడ్డారు. అంబేద్కర్ పార్లమెంటుకు వెళ్లకుండా అడ్డుకోవడమే కాకుండా, ఆయనకు భారతరత్న ఇవ్వడంలోనూ, పార్లమెంటులో ఫొటో పెట్టడంలోనూ కాంగ్రెస్ నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని సందర్శించకుండా గేట్లు వేస్తే, తాము హెచ్చరించిన తర్వాతే గేట్లు తెరుచుకున్నాయని గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఎస్సీ, ఎస్టీలు మోసపో యారని, వెయ్యికి పైగా గురుకులాల్లో సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఈ అరాచక పాలనపై బీఆర్ఎస్ గట్టిగా నిలదీస్తుందని అన్నారు.

# 20 ఏళ్లు వర్సెస్ 5 ఏళ్లు



**మొదటిపేజీ తరువాయి** – పాకిస్థాన్ వేదికగా అమెరికా, ఇరాన్ ల మధ్య జరిగిన శాంతి చర్చలు విఫలమైన సంగతి తెలిసిందే. దాదాపు 21 గంటల పాటు జరిగిన ఈ సుదీర్ఘ చర్చలు అర్ధాంతరంగా ముగియడానికి ఓ కీలక అంశంపై ఇరు దేశాలు పట్టుబట్టడమే కారణమని సమాచారం. ఇరాన్ అణు కార్యకలాపాలపై ఆంక్షల విషయంలో ఇరుదేశాల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదని తెలుస్తోంది. ఇరాన్ యురేనియంను శుద్ధి చేసే కార్యక్రమాన్ని కనీసం 20 ఏళ్ల పాటు నిలిపివేయాలని అమెరికా పట్టుబట్టింది. అయితే, ఇరాన్ దీనికి ససేమిరా అంది. గరిష్ఠంగా ఐదేళ్ల కాలపరిమితికి మాత్రమే తాము ఒప్పుకోగలమని, ఆ తర్వాత తమ అణు అవసరాల దృష్ట్యా సమీక్షించుకుంటామని స్పష్టం చేసింది. ఈ 15 ఏళ్ల వ్యత్యాసమే చర్చలు విఫలం కావడానికి ప్రధాన కారణమైందని అధికార వర్గాల సమాచారం. చర్చలు విఫలమైన వెంటనే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఇరాన్ మొండి వైఖరి వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని ఆరోపిస్తూ హార్మూజ్ జలసంధిలో నౌకాదళ దిగ్బంధనానికి ఆదేశించారు. సుమారు 15 యుద్ధనౌకలతో ఈ ప్రాంతాన్ని చుట్టుముట్టిన అమెరికా, ఇరాన్ నౌకాశ్రయాల నుంచి జరిగే రాకపోకలను పూర్తిగా నిలిపివేసింది. ప్రస్తుతం ఇరాన్‌లో ఉన్న యురేనియం నిల్వలను కూడా దేశం దాటించాలని అమెరికా డిమాండ్ చేస్తోంది.

# అమెరికాలో భూప్రకంపనలు



**మొదటిపేజీ తరువాయి** – అమెరికాలోని నెవాడా రాష్ట్రంలో నిన్న సాయంత్రం భూమి కంపించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 5.7గా నమోదైనట్లు యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే (యూఎస్‌జీఎస్) వెల్లడించింది. సిల్వర్ స్ప్రింగ్స్ సమీపంలో చోటుచేసుకున్న ఈ ఘటనలో ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరిగినట్లు అధికారిక సమాచారం లేదు. నెవాడాలోని సిల్వర్ స్ప్రింగ్స్‌కు ఆగ్నేయంగా సుమారు 20 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు గుర్తించారు. భూమికి సుమారు 9 నుంచి 10 కిలోమీటర్ల లోతులోనే ప్రకంపనలు రావడంతో దీని ప్రభావం ఎక్కువగా కనిపించింది. భూకంపం కారణంగా రెనో, కార్సన్ సిటీ వంటి నగరాల్లోని భవనాలు స్వల్పంగా కంపించాయి. దీంతో భయాందోళనలకు గురైన ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ప్రస్తుతం అధికారులు పరిస్థితిని పర్యవేక్షిస్తూ తాజా వివరాలను సేకరిస్తున్నారు.

# ఆర్టీసీ సమ్మె వద్దు

**మొదటిపేజీ తరువాయి** – నెరవేరని పక్షంలో ఏప్రిల్ 22వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్లు ఆర్టీసీ జేఏసీ నిన్న ప్రకటించింది. 21వ తేదీ అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ బస్సులు నిలిపి వేస్తామని స్పష్టం చేసింది. 22వ తేదీ తెల్లవారుజాము నుంచి సమ్మెలోకి వెళ్తామని పేర్కొంది. ఈ నేపథ్యంలోనే మంత్రి స్పందించారు.

## 70 సమీకృత గురుకుల పాఠశాలలకు శ్రీకారం



**మొదటిపేజీ తరువాయి** – ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, జిల్లా కలెక్టర్ అనుదీప్, అడిషనల్ కలెక్టర్ శ్రీజతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

తొలివార్త
RNI : TGTEL/25/A0357
ప్రజా గళం మా కలం.....
www.tolivaartha.com
తెలుగు దిన పత్రిక
www.epaper.tolivaartha.com

బుధవారం 15 - 04 - 2026

# చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**చౌటుప్పల్ ఏప్రిల్ 14 (తొలివార్త) :** భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను పురస్కరించుకొని చౌటుప్పల్ పురపాలక సంఘ కార్యాలయంలో అయన చిత్రపటానికి ఘనంగా నివాళు లర్పించారు.మున్సిపల్ చైర్పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్,పాలక మండలి సభ్యులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ,..దేశానికి అంబేద్కర్ అందించిన సేవలు వెలకట్టలేనివని,ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల వారికి,అణగారిన,తాడిత,పీడిత వర్గాల వారికి వెన్నంటి ఉండే దేవుడని కొనియాడారు,ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.వారు ఇచ్చిన ఈ రాజ్యాంగ ఫలాలను అందుకుంటూ లబ్ధి పొందుతున్న మనము మన ముందు తరాలు కూడా వారి చూపిన బాటలో నడవాలని,ఇదే మనం వారికిచ్చే ఘనమైన,అసలైన నివాళి అని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ డి.శ్రీధర్ రెడ్డితో పాటు వివిధ వార్డుల కౌన్సిలర్లు కొసనం రాకేష్ రెడ్డి,పోలేపల్లి లక్ష్మి ముత్తయ్య,పల్లె లావణ్య సురేందర్ రెడ్డి,ఊదరి యాదయ్య, కొయ్యడ శేఖర్ గౌడ్,దేప రమ్య రాజు,బత్తుల జయమ్మ దాసు,గడ్డం ఇందిర రాజరత్నం,చింతల ఉమామహేశ్వరి సాయిలు,బుడ్డ సురేష్,పిల్లలమర్రి మధుసూదన్ మరియు నాయకులు ఉడుగు రమేష్,ఆలే చిరంజీవి,మున్సిపల్ సిబ్బంది,డా:బి.ఆర్ అంబేద్కర్ అభిమానులు,తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



# తుమ్మలపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు

**నివాళులర్పించిన సర్పంచ్ దేరంగుల వెంకటరమణ.**

**ఉప సర్పంచ్ పూర్ణ కంటి కృష్ణయ్య.**

**బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు దేరంగుల బ్రహ్మం.**



**కొణిజర్ల ఏప్రిల్ 14 తొలి వార్త :** తుమ్మలపల్లి గ్రామంలో భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేరంగుల వెంకటరమణ, ఉప సర్పంచ్ పూర్ణ కంటి కృష్ణయ్య పాల్గొని మాట్లాడుతూ యావత్ భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించి, అణగారిన వర్గాల కోసం పేద బడుగు బలహీన వర్గాల కోసం మహిళల హక్కుల కోసం, పోరాడిన యోధుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. ఆయన ఈ దేశానికి కాకుండా యావత్ ప్రపంచానికి ఒక దిక్సూచి. సమాజంలో జరుగుతున్న కుల వివక్షత మీద, అగ్రవర్ణాల వారు బడుగు బలహీన వర్గాల మీద పెత్తనం చెలాయిస్తూ, వారిని బానిసలుగా వెట్టి చాకిరి చేయించుకోవడం, పనికి తగ్గ వేతనం ఇవ్వకపోవడం వారిని నానా రకాలుగా ఇబ్బందులు పెట్టిన రోజులను గుర్తు చేశారు. ఈ సమాజంలో మనుషులంతా ఒకటే, కులమతాలకు తావు లేకుండా, భారతదేశంలో భారతీయులంతా ఒకటిగా ఉండాలని వారు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ న్యాయవాదిగా, ప్రముఖ సంఘ సంస్కర్తగా, పేద బడుగు బలహీనవర్గాల కోసం విరోచిత పోరాటం చేశారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కిషోర్ బాబు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు దేరంగుల బ్రహ్మం, వార్డ్ మెంబర్ గుంటి యోహాను గ్రామ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తనికెళ్ళ గ్రామంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ గడల కళావతి**

**ఉప సర్పంచ్ చల్లా నరసింహారావు.**

**యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్.**

**సిపిఐ కొనిజర్ల మండల కార్యదర్శి గడల భాస్కరరావు.**

**ఖమ్మం ఎంపీ పిఏ యువజన సంఘాల అవార్డు గ్రహీత బండారు పల్లి లక్ష్మణ్.**

**కొణిజర్ల ఏప్రిల్ 14 తొలి వార్త :** తనికెళ్ళ గ్రామంలోని పార్థసారథి నగర్ యందు భారత్ రత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిర్వహణ కమిటీ బండారుపల్లి లక్ష్మణ్, లెక్చరర్ ఇరుమళ్ళ లాలయ్య, మాజీ వార్డ్ మెంబర్లు చాట్ల భాస్కరరావు,కొర్ల కంటి రవికుమార్, మాచర్ల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గడల కళావతి, ఉప సర్పంచ్ చల్లా నరసింహారావు, యు టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్, కొణిజర్ల మండల సిపిఐ కార్యదర్శి గడల భాస్కరరావు, బిజెపి మండల అధ్యక్షులు కవిడే మురళీకృష్ణ, ప్రముఖ న్యాయవాది తాళ్ల వెంకటనారాయణ, ఎస్ టి యు జిల్లా నాయకులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు కొనపర్తి విష్ణుమూర్తి, లేడిబోయిన గోపాలరావు , గ్రామపంచాయతీ కార్యదర్శి బానోతు రవికుమార్, స్థానిక ఏడవ వార్డు మెంబర్ ఇ రుమల సుజాత పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏప్రిల్ 14 1891 సంవత్సరంలో మధ్యప్రదేశ్ లోని గ్రామంలో జన్మించారు. ఆయన తండ్రి రామ్ జీ, తల్లి బీమా భాయ్ పుణ్య దంపతులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మించారు. భారత రాజ్యాంగ నిర్మాత ప్రముఖ సంఘసంస్కర్త ఆర్థికవేత, న్యాయవాది అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడుతూ, భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షునిగా సేవలందించారు. స్వాతంత్ర భారతదేశపు మొట్టమొదట న్యాయ మంత్రిగా సామాజిక సమానత్వం కోసం జీవితాంతం కృషి చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహర్ కులంలో జన్మించి తీవ్ర కుల వివక్షతకు గురి అయ్యారు. ఆయన కొలంబియా విశ్వవిద్యాలయం మరియు లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుండి డాక్టర్లు సాధించారు. అంటరానితనం కుల నిర్మూలన దళితుల మరియు మహిళల హక్కుల కోసం, మాక్ నాయక్ వంటి పత్రికల ద్వారా సంస్థల ద్వారా పోరాటం చేశారు. స్వాతంత్ర భారతదేశ రాజ్యాంగం రూపొందించడంలో ముఖ్యపాత్ర వహించి, 26 నవంబర్ 1949 వ సంవత్సరంలో రాజ్యాంగాన్ని ప్రభుత్వానికి సమర్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధునిక భారతదేశ నిర్మాతగా, సామాజిక న్యాయ ప్రధాన చిరస్థాయిగా నిలిచిపోయారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఈ సమాజమంతా ఆయన స్ఫూర్తితో ముందుకు పోవాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు చల్లా మోహన్ రావు, చంద్రమౌళీశ్వర స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ మిట్టపల్లి శ్రీనివాసరావు, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి యాస వెంకటేశ్వర్లు, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి యాస వెంకటేశ్వర్లు, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు చల్లా నారాయణ, రాజ్యా తండా మాజీ సర్పంచ్ మూడు సురేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మూడు సిద్దు( సిద్దార్థ ), ఎర్ర రామారావు, ముప్పిడి జనార్ధన్, యాస తిలక్, యుటిఎఫ్ మండల అధ్యక్షులు చిలుకూరి వీరస్వామి, ఉపాధ్యాయులు మల్కా సురేష్, స్థానిక కాలనీవాసులు విశ్రాంతి ఉద్యోగి ఉపదేశి తగరం బాలస్వామి, పాపిట్ల ఏసు, గొర్ల మధుబాబు పొన్నం రామారావు, కొర్ల కంటి అంతోని, మమత హాస్పిటల్ ల్యాబ్ టెక్నీషియన్ తగరం బుచ్చిబాబు, రడ పంగి దానియేలు కొర్ల కంటి కిషోర్ స్థానిక మహిళలు కొర్ల కంటి సుజాత, కొర్ల కంటి కమలమ్మ, చాట్ల లాలమ్మ, రడ పెంగి కమలమ్మ, గొర్ల సుశీల నంద్రు పుష్పమ్మ, కంచర్ల శ్రీదేవి, కొర్ల కంటి రాణి,కొర్ల కంటి సునీత, తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్



**కొణిజర్ల ఏప్రిల్ 14 తొలి వార్త :** ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం తనికెళ్ళ గ్రామంలోని పార్థసారథి నగర యందు భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలలో పాల్గొన్న టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, న్యాయవాది భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షునిగా సేవలందించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొలంబియా విశ్వవిద్యాలయం మరియు లండన్ లో ఉన్నతమైన చదువులు చదివి డాక్టరేట్లను సాధించారు. అంటరానితనం కుల నిర్మూలన దళితుల మరియు మహిళల హక్కుల కోసం ఎన్నో పత్రికల ద్వారా సంస్థల ద్వారా పోరాటం చేశారు. స్వాతంత్ర భారతదేశ రాజ్యాంగం రూపొందించడంలో ముఖ్యపాత్ర వహించి, 26 నవంబర్ 1949వ సంవత్సరంలో రాజ్యాంగాన్ని ప్రభుత్వానికి సమర్పించారు. భారతదేశ నిర్మాతగా సామాజిక న్యాయవాదిగా చిరస్థాయిగా నిలిచిపోయారని వారి పేర్కొన్నారు. యువతి యువకులు ఆయన స్ఫూర్తిగా తీసుకొని చదువు పట్ల శ్రద్ధ వహించి, విద్యతోనే ఏదైనా సాధ్యమవుతుందని, యువతి యువకులందరూ కూడా ఉన్నత చదువులు చదివి ఈ సమాజానికి ఉపయోగకరంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ వారు బండారుపల్లి లక్ష్మణ్, చాట్ల భాస్కర్, కొర్ల కంటి రవికుమార్, ఇరుమళ్ళ లాలయ్య మాచర్ల రమేష్, యుటిఎఫ్ కొనిజర్ల మండల అధ్యక్షులు చిలుకూరి వీరస్వామి, ఎస్ టి యు జిల్లా నాయకులు లేడిబోయిన గోపాలరావు రిటైర్డ్ ఉపాధ్యాయులు కనపర్తి విష్ణుమూర్తి, విశ్రాంతి ఉద్యోగులు ఉపదేశీ తగరం బాలస్వామి, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు చల్ల నారాయణ, మమత హాస్పిటల్ ల్యాబ్ టెక్నీషియన్ తగరం బుచ్చిబాబు, ఎరా పెంగి దానియేలు తదితరులు పాల్గొన్నారు.

# డా. బి. ఆర్. అంబేద్కర్ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేశారు

**ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

**భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**యాదాద్రి భువనగిరి, ఏప్రిల్ 14 (తొలి వార్త) జిల్లా ప్రతినిధి :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా, అంబేద్కర్ విగ్రహం వద్ద, భువనగిరి పట్టణములో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, భువనగిరి ఆర్ డి ఓ కృష్ణా రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీ వాణి,వైస్ చైర్మన్ మంజుల, గ్రంధాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేణుక బాబురావు ,ప్రజా ప్రతినిధులు, యస్ .సి సంఘం సభ్యులు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లి కంటి సత్యం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంబేద్కర్ చూపిన మార్గంలో నడిచి సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని అన్నారు.అంబేద్కర్ చిన్నప్పటి నుంచే అనేక సామాజిక వివక్షలు, కష్టాలను ఎదుర్కొన్నప్పటికీ, విద్యపై ఆసక్తిని కోల్పోకుండా కృషి చేసి ఉన్నత స్థాయికి ఎదిగారు.విద్య, సామాజిక చైతన్యం ద్వారా మాత్రమే సమాజంలో మార్పు సాధ్యమని స్పష్టం చేశారు.డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడిగా చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించే విధంగా రాజ్యాంగాన్ని రాసిన గొప్ప మహానుభావుడని అన్నారు.దళితులు మరియు వెనుకబడిన వర్గాల హక్కుల కోసం ఆయన జీవితాంతం పోరాటం చేశారు.భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అంతేకాకుండా, విద్య ద్వారా మాత్రమే సామాజిక, ఆర్థిక పురోగతి సాధ్యమని, యువత అంబేద్కర్ బాటలో నడిచి ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు మాట్లాడుతూబడుగు, బలహీన, అణగారిన వర్గాల వారి కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎనలేని కృషి చేశారని అన్నారు. ప్రతి ఒక్కరు ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి అంబేద్కర్ బాటలో మనమందరం ముందుకు వెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో శోభారాణి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సాహితి , ప్రజా ప్రతినిధులు, ఎస్సీ సంఘ నాయకులు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.



# మండల కేంద్రంలో,ఘనంగా డాక్టర్.బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ

**అంగరంగ వైభవంగా డాక్టర్.**

**బాబా సాహెబ్135 వ జయంతి వేడుకలు**

**భద్రాద్రి జిల్లా ఏప్రిల్ 14 (తొలి వార్త) :** అశ్వాపురం మండల కేంద్రంలో జాతీయ ప్రధాన రహదారి సెంటర్ నందు మంగళవారం నాడు, భారత రాజ్యాంగ నిర్మాత, డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకను పురస్కరించుకొని, మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా, ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ 135వ జయంతి వేడుకలు, నిర్వహించారు. ఈ జయంతి వేడుక, లు ,పండుగ వాతావరణం నెలకొంది.తొలిత డాక్టర్ బాబా సాహెబ్, అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుచేసిన, జాతీయ ప్రధాన రహదారి సెంటర్ నుండి గౌతమినగర్ కాలనీ గేట్ వరకు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు, వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయులు, మరియు మేధావులు, యువత, మహిళలు డాక్టర్, బాబా సాహెబ్ చిత్రపటంతో భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ జయంతిని ఉత్సాహంగా ఉల్లాసంగా జరిపారు. అనంతరం, ప్రధాన సెంటర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్, అంబేద్కర్ విగ్రహావిష్కరణ, కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన, మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కందుల కృష్ణార్జునరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త శ్రీ శివకామేశ్వరి గ్రూప్ ఆఫ్ సంస్థల డైరెక్టర్ దోసపాటి పిచ్చే శ్వరరావు, ప్రముఖ కాంట్రాక్టర్ వరలక్ష్మి కన్స్ట్రక్షన్ అధినేత, వేములపల్లి రమేష్,వివిధ దళిత సంఘాల నాయకులు, ఆదివాసి సంఘాల జేఏసీ నాయకులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, మేధావులు కలిసి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్,అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు, మేధావులు, మాట్లాడుతూ, డాక్టర్, బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచనలు సమాజానికి మార్గదర్శకమని, సమానత్వం, న్యాయం, స్వాతంత్ర్య సూత్రాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. మహనీయుడు రాసిన రాజ్యాంగం పట్ల అన్ని కులాల వర్గాల వారికి రిజర్వేషన్లు దక్కుతున్నాయని వారు మాట్లాడారు, దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. జయంతి వేడుకలు సాంస్కృతిక కార్యక్రమాలు, నినాదాలతో ఉత్సాహభరితంగా కొనసాగగా, మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అశ్వాపురం మండల వ్యాప్తంగా మంగళవారం నాడు అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాల్లో ఘనంగా అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను జరిపారు.





## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా: బి.ఆర్ అంబేద్కర్

**సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం.డి పాషా**



**చౌటుప్పల్,ఏప్రిల్ 14 (తొలివార్త) :** సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రోజున అమరజీవి కామ్రేడ్ కందాల రంగారెడ్డి స్మారక భవనం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత,ప్రముఖ సంఘ సంస్కర్త, న్యాయవాది,మరియు ఆర్థికవేత్త,మహర్ కులంలో జన్మించి అంటరానితనాన్ని ఎదుర్కొన్న,గొప్ప మేధావిగా ఎదిగి,బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం,అనగారిన వర్గాల సమానత్వం కోసం పోరాడారు.స్వతంత్ర భారత మొదటి న్యాయశాఖ మంత్రిగా రాజ్యాంగ రూపకల్పనలో కీలకపాత్ర పోషించిన వ్యక్తి బి.ఆర్.అంబేద్కర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు బండారు నరసింహ,16వ వార్డు కౌన్సిలర్ బత్తుల జయమ్మ,మహమ్మద్ పాషా,బత్తుల దాసు,ఆకుల ధర్మయ్య,భావనలపల్లి స్వామి,బొడ్డు రాజు,కలకుంట్ల శివ,బోయ యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలు

**ఆదివాసి ఉపాధ్యాయ సంఘాల జెసి నాయకులు**



**భద్రాద్రి జిల్లా ఏప్రిల్ 14 (తొలి వార్త) :** అశ్వాపురం మండల కేంద్రంలో చింతిరియాల క్రాస్ రోడ్డు నందు జరిగిన ఆదివాసీ ఉపాధ్యాయుల సంఘాల జేఏసీ నాయకులు ఆధ్వర్యంలో మంగళవారం నాడు, ఆదివాసి భవన్ వేదికగా, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఈ సందర్భంగా ఆదివాసి సీనియర్, ఉపాధ్యాయులు పూనెం వెంకటేశ్వర్లు, ఆదివాసి సీనియర్ నాయకులు బోడిక వెంకటేశ్వర్లు వారు ఇరువురు మాట్లాడుతూ, అంబేద్కర్ భారత ప్రపంచ మేధావి, రాజకీయవేత్త, సంఘ సంస్కర్త అయిన డాక్టర్, బి.ఆర్. అంబేద్కర్ జ్ఞాపకార్థంగా, ఆయన జన్మదినం అయిన ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి లేదా భీమ్ జయంతి జరుపుకుంటారు. అంబేద్కర్ 1891లో ఏప్రిల్ 14న జన్మించాడు. అతని జన్మదినాన్ని భారతదేశంలోని కొందరు 'సమానత్వ దినోత్సవం' గా కూడా పిలుస్తారని అంబేద్కర్ ఆశయాల గురించి రాజ్యాంగం గురించి ప్రసంగంలో వారు వివరించడం జరిగినది, ఈ కార్యక్రమంలో మండల ఆదివాసి జేఏసీ, అధ్యక్షులు కల్లూరి నరసింహారావు, నాయకులు, కుంజా రామారావు, చింత వెంకటేశ్వర్లు, మరియు సీనియర్ ఉపాధ్యాయులు, కాటబోయిన కొండయ్య, ఇర్ప వెంకటేశ్వర్లు, కొరస నీరజ, తెల్లం నాగరాజు, కొరస అలివేలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్, అంబేద్కర్ జయంతి వేడుకలు





**భద్రాద్రి జిల్లా ఏప్రిల్ 14 (తొలి వార్త) :** పినపాక నియోజకవర్గ, శాసనసభ్యులు, పాయం వెంకటేశ్వర్లు,ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షతన, మంగళవారం నాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటంతో మెయిన్ రోడ్ పై మణుగూరు పట్టణ కేంద్రంలో భారీగా ర్యాలీ నిర్వహించి అనంతరం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో,డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, అందించిన రాజ్యాంగం దేశ ప్రజలకు సమాన హక్కులు కల్పించిందని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మణుగూరు పట్టణ సీనియర్ నాయకులు, మండల ముఖ్య నాయకులు, వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పొంగులేటి కి ఘన స్వాగతం పలికిన కల్లూరు సబ్ కలెక్టర్ మరియు ఏసిపి





**కల్లూరు,ఏప్రిల్ 14,తొలి వార్త :** కల్లూరు విభాగంలో గౌరవ సబ్ కలెక్టర్ మరియు ఏసీపీ సంయుక్తంగా రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ మరియు పబ్లిక్ రిలేషన్స్ శాఖల మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా అధికారులు పుష్పగుచ్చాలతో ఆత్మీయంగా స్వాగతం తెలియజేసి, మర్యాదపూర్వకంగా అభివాదం చేశారు. మంత్రివర్యుల పర్యటనకు సంబంధించి ఏర్పాట్లు సమగ్రంగా నిర్వహించబడినట్లు అధికారులు తెలిపారు.మంత్రివర్యుల రాక సందర్భంగా స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు సిబ్బంది హాజరై స్వాగత కార్యక్రమాన్ని గౌరవప్రదంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు మరియు ప్రజా సమస్యలపై చర్చలు జరిగే అవకాశం ఉన్నట్లు తెలియజేశారు.

## మణుగూరు పట్టణ కేంద్రంలో అంగరంగ వైభవంగా డాక్టర్ బి, ఆర్,అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**భద్రాద్రి జిల్లా ఏప్రిల్ 14 (తొలి వార్త) :** అంబేద్కర్ సేవాసమితి ఆధ్వర్యంలో మణుగూరు పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ ప్రధాన సెంటర్ వద్ద డాక్టర్ బి.ఆర్,అంబేద్కర్ 135వ జయంతి,సందర్భంగా, మంగళవారం నాడు, మణుగూరు పట్టణ కేంద్రంలో ప్రధాన సెంటర్ లో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్, అంబేద్కర్ విగ్రహం వద్ద, పూల మాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా సమితి, నాయకులు, మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి, పోలీస్ శాఖ సిబ్బంది, వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు, మేధావులు, మహిళలు కార్యకర్తలు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని డాక్టర్ బి.ఆర్,అంబేద్కర్ ఆశయాలను గురించి కొనియాడారు.ఈ సందర్భంగా, డిఎస్పి రవీందర్ రెడ్డి, వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, సమానత్వం, సామాజిక న్యాయం కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుచుకుంటూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మండల ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ శంకుస్థాపన



**కల్లూరు,ఏప్రిల్ 14,తొలి వార్త :** కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ మరియు కల్లూరు ఏసీపీ గౌరవనీయ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ మరియు పబ్లిక్ రిలేషన్స్ శాఖల మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి చెన్నూరు గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు శంకుస్థాపన నిర్వహించి, విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఆధునిక సౌకర్యాలతో ఈ పాఠశాలను అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ శంకుస్థాపనతో ప్రాంతీయ విద్యా అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# బోడుప్పల్‌లో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన డాక్టర్ రాపోలు రాములు**



**మేడిపల్లి; ఏప్రిల్ 14, (తొలి వార్త) :** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మిక్కిలి ఉత్సాహంగా, ఘనంగా జరిగాయి. బోడుప్పల్ కాలనీల ఫెడరేషన్ చైర్మన్ డాక్టర్ రాపోలు రాములు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ రాపోలు రాములు మాట్లాడుతూ.. సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడి, అణగారిన వర్గాలకు రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవడమే కాకుండా, వాటిని నిజజీవితంలో ఆచరించాలని కోరారు.అంబేద్కర్ ఆశయ సాధనలో యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ సభ్యులు, వివిధ కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు స్థానిక ప్రజలు.కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబాసాహెబ్ అంబేద్కర్‌కు స్మృత్యంజలి ఘటించారు.

# అంబేద్కర్ ఆశయాలు కొనసాగిద్దాం

**రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో ఎమ్మెల్సీ మల్క కొమరయ్య.**



**హైదరాబాద్; ఏప్రిల్ 14, (తొలి వార్త) :** ట్యాంక్ బండ్ వద్ద పార్టీ ప్రెసిడెంట్ రాంచందర్ రావు, పార్టీ ముఖ్య నాయకులు బీజేపీ కార్యక్రతాలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి నివాళు లు అర్పించిన ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ సమానత్వం, సామాజిక న్యాయం కోసం చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని, యువత ఆయన ఆలోచనలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.బడుగుల అభ్యున్నతికి పాటుపడిన అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కలిసి రావాలని కోరారు.

## అశ్వాపురం మండల కేంద్రంలోనీ జాతీయ రహదారి ప్రధాన సెంటర్‌లో ఘనంగా డాక్టర్, బి ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు



**భద్రాద్రి జిల్లా ఏప్రిల్ 14 (తొలి వార్త) :** అశ్వాపురం మండల కేంద్రంలోనీ జాతీయ రహదారి, ప్రధాన సెంటర్ లో మంగళవారం నాడు, జరిగిన డాక్టర్, బి.ఆర్, అంబేద్కర్ 135 వ జయంతి వేడుక సందర్భంగా, మరియు డాక్టర్, బి.ఆర్ అంబేద్కర్, నూతనంగా, విగ్రహ ఆవిష్కరణలో, భాగంగా, భారత రాజ్యాంగ నిర్మాత, మహానీయుడి, ఏప్రిల్ 14 జయంతిని పురస్కరించుకొని, డాక్టర్ బాబా సాహెబ్, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మాల జన సమితి జేఏసీ, వర్కింగ్ ప్రెసిడెంట్,చెట్టి సురేష్, భద్రాద్రి, జిల్లా, మాల మహానాడు ప్రధాన కార్యదర్శి, కాలువ సంసోన్, జిల్లా సహాయ కార్యదర్శి, మేకల భాస్కర్,సీనియర్ మీడియా జర్నలిస్ట్ జూపల్లి, కిరణ్, పినపాక నియోజకవర్గ మాల జన సమితి జేఏసీ కన్వీనర్, జూపల్లి ధ్రువకుమార్, లు కలిసి ఘన నివాళులు అర్పించారు .ఈ కార్యక్రమంలో నాయకులు, రావులపల్లి వెంకటేశ్వర్లు ఆర్కే, రావులపల్లి రాధమ్మ మనోజ్, గునిగంటి రవి, కాలువ.విజయరాజ్, చెట్టి. మల్లేష్, యోగేష్, చరణ్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యరంగ ప్రోత్సాహకాల్లో టి పి యు ఎస్ పనితీరు అభినందనీయం

**నిరుపేద విద్యార్థులకు ఉచిత పాలిసెట్ కోచింగ్ ఆలోచనపై ఎమ్మెల్సి కొమరయ్య హర్షం**



**హైదరాబాద్; ఏప్రిల్ 14, (తొలి వార్త) :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా హైదరాబాద్ నారాయణగూడ కేశవ మెమోరీయల్ స్కూల్ లో టి పి యు ఎస్ బృహత్తర కార్యక్రమం లో తపస్ యూత్ ఫర్ సేవా సంయుక్తంగా ఏర్పాటు చేసి పాలీసెట్ ఆన్‌లైన్ కోచింగ్ సెంటర్ మెటీరియల్ పంపిణి కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య.టి పి యు ఎస్ రాష్ట్ర అధ్యక్షులు హొందనాల రాజశేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెల్కపల్లి పెంటయ్య,, భాగ్యనగర్ జోనల్ ఇంచార్జ్ దుబాసి భాస్కర్, టి పి యు ఎస్ భాగ్యనగర్ జిల్లా ప్రెసిడెంట్ తిరుపతిరెడ్డి,ప్రధానకార్యదర్శి వీరేశం, ఎం ఈ ఓ విశ్వనాథం , యూత్ ఫర్ సేవా ఫౌండేషన్ అధ్యక్షులు గౌతమ్ తోకలిసి నిరుపేద విద్యార్థులకు పాలిసెట్ మెటీరియల్ పంపిణి చేసిన ఎమ్మెల్సీ మల్క కొమరయ్య. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేవలం ఉపాధ్యాల సమస్యపైనే కాదు, విద్యారంగ సమస్యలు, పరిష్కారం మార్గాలపై దృష్టి పెట్టడం అభినందనీయం నిరుపేద విద్యార్థుల సహాయార్థం యూత్ ఫర్ సేవా మనసుతో ముందుకు రావడం మంచి పరిణామన్నారు.ఈ సెంటర్లను ఒక్క గ్రేటర్ లోనే కాకుండా తెలంగాణలోని అన్ని జిల్లాలకు విస్తరించాలి తెలిపారు.

# ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**మన భద్రాద్రి వెల్ఫేర్ సొసైటీ ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా బూర్గంపాడు**

**అంబేద్కర్ రాజ్యాంగం రాసిందు దేశం కోసం: ఎడారి రమేష్**

**పోరాటం చేసిందు అందరికోసం : శనగ మల్లేష్**

**అంబేద్కర్ అందరివాడు:బిట్ర సాయి బాబా**



**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు ఏప్రిల్ 14 (తొలివార్త) :** అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మన భద్రాద్రి వెల్ఫేర్ సొసైటీ ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా బూర్గంపాడు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎడారి రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఘనంగా జరిగాయి. ఏప్రిల్, 14 అంబేద్కర్ జయంతిని యావత్ భారతదేశం ఘనంగా నిర్వహిస్తుంది. అదేవిధంగా ఏప్రిల్ 14ను ప్రపంచ నాలెడ్జ్ డే కూడా అంటారు. అంటే అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలు,సాధనలు, త్యాగాలు, అవమానాలు, అన్నింటిని భరించి దేశ ప్రజల కోసం తన సర్వస్వాన్ని ధారపోసిన నాయకుడు, విద్యావంతుడు. తను రాసిందు రాజ్యాంగాన్ని దేశం కోసం, పోరాటం చేసిందు మన అందరి కోసం అని వివరించారు ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు సెనగ మల్లేష్, ట్రెజరరీ బిట్ర సాయి బాబా. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు బర్ల ప్రభాకర్ విశాల భారతి , రాజశేఖర్ ప్రజా గర్జన , రవినాథ్ మన తెలంగాణ , ప్రసాద్ ఎ ఎస్ యన్ 24, సతీష్ హైదరాబాద్ పీపుల్స్ ప్రెస్ క్లబ్ మిత్రులు, సి పి ఏం పార్టీ మండల నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కొర్లబోడు తండాలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు

**కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ భూక్య చిన్నయ్య నాయక్**



**రఘునాధపాలెం ఏప్రిల్ 14 తొలి వార్త :** కొర్లబోడు తండాలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు గ్రామ సర్పంచ్ భూక్య చిన్నయ్య నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని అత్యంత విలువలతో కూడిన లౌకిక గణతంత్ర ప్రజాస్వామ్యొక్క దేశంగా తీర్చిదిద్దేందుకు కృషి చేసిన రాజ్యాంగ రూపు శిల్పి, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. ఆ మహనీయుని జయంతి సందర్భంగా, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం మనందరి బాధ్యతని పేర్కొన్నారు. కొర్లబోడు తండా గ్రామపంచాయతీలో పాలకవర్గ సభ్యులు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రూప దేవి ఉపసర్పంచ్ బానోతు భీమ్లా, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భూక్య వెంగల్ నాయక్ తదితరులు పాల్గొని భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

# పాత సారపాక లో భారత రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ జయంతి వేడుకలు

**వేడుకలకు హాజరయిన ధరావత్ చందు నాయక్, దాసరి వెంకటరమణ**



**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు ఏప్రిల్ 14 (తొలివార్త) :** భూర్గంపాడు మండలం పాత సారపాక లో మంగళవారం రోజున ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత, న్యాయవాది, ఆర్థిక వేత్త, గొప్ప సంఘ సంస్కర్త, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు పాత సారపాకలో వెంకటరమణ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డైనమిక్ లీడర్, సారపాక మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ధారావత్ చందు నాయక్ పాల్గొన్నారు. చందు నాయక్ మాట్లాడుతూ అంబేద్కర్ మన దేశానికి చేసినటువంటి సేవలను గుర్తు చేస్తూ రాజ్యాంగ నిర్మాణం, అంటరానితనం, కుల వివక్షత, మహిళా సాధికారత, సమానత్వం, సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ పోరాడి తన జీవితాన్ని త్యాగం చేశారని, అంబేద్కర్ అడుగుజాడల్లో విద్యా, ఐక్యత, క్రమశిక్షణ అనే నినాదంతో ప్రజలందరూ కలిసి అభివృద్ధి చెందిన భారత దేశాన్ని నిర్మించుకోవడానికి కోరుకుంటూ, ప్రజలకు తమ విలువైన ప్రసంగాన్ని తెలియజేయడం జరిగింది. అనంతరం వెంకటరమణ సేవాసమితి వ్యవస్థాపకురాలు దాసరి వెంకటరమణ మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందటం అంటే అద్దాలమేడలు, రంగు రంగుల గోడలు కాదు అని, పౌరుని నైతిక అభివృద్ధి నిజమైన దేశ అభివృద్ధి అని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి శుభాకాంక్షలు తెలియ జేస్తూ, మన మేజర్ గ్రామ పంచాయతీ అయిన సారపాక లో అంబేద్కర్ బారీ విగ్రహం లేక పోవడం అనేది చాలా బాధ కరమైన విషయం అని, రానున్న రోజులలో చందు నాయక్ సర్పంచ్ గా ఎన్నికైతే మీరు అంబేద్కర్ భారీ విగ్రహం పెట్టాలని, ఇది పంచాయతి లో ఉన్నటువంటి అందరి కళ అని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ సేవా సమితి సభ్యులు మానుపల్లి పవన్ కళ్యాణ్, దాసరి మోహన్ రావు, చెలికాని సాంబశివరావు, లేడా శ్రీను, చలికాని రమేష్, బియ్యన శంకర్, కోడి రెక్కల రంజిత్, దారా కార్తీక్, పాత సారపాక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాలు

**సిపిఐ ఎం ఆధ్వర్యంలో చిన్న మునగాల గ్రామంలో**



**కొనిజర్ల ఏప్రిల్ 14 తొలి వార్త :** భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు సిపిఐ ఎం చిన్న మునగాల గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐఎం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మున్నా నాగేశ్వరరావు హాజరై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మండల కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శి చింత నిప్పు నరసింహారావు అధ్యక్షతన జరిగిన సభలో కామ్రేడ్ నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ అంబేద్కర్ బాల్యం నుంచి తాను వెళ్లిన ప్రతిచోట కూడా కుల వివక్షతకు గురి అయినాడని, ఆనాటి సమాజం తీవ్రమైనటువంటి అంటరానితనాన్ని ప్రదర్శించిందని, కుల వివక్షత ఆర్థిక అసమానతలు పేదరికం ప్రజలను పీడించే రోజులు ఈ దేశంలో వివక్షత పోవాలంటే చదువు ఒకటే మార్గం అని నమ్మి ఉన్నత చదువులు చదివి ఈ దేశానికి రాజ్యాంగాన్ని రాసే స్థాయికి ఎదిగిన మహనీయుడు అంబేద్కర్. తాను రాసినటువంటి రాజ్యాంగశీ ఈ దేశంలో పాలకులు సక్రమంగా అమలు చేసుకో పోవడం వలన తన ఆశయం నేటి కూడా నెరవేరలేదు. ఈరోజు భారత రాజ్యాంగానికి భారతీయ సమైక్యతకు దెబ్బతీసే విధంగా మనువాదులు రాజ్యాంగాన్ని ఏలుతున్నటువంటి సందర్భాన్ని మనం చూస్తున్నాం. రాబోయే రోజుల్లో ప్రజలందరూ సంఘటితమై ఈ ప్రమాదం నుంచి దేశాన్ని కాపాడుకునే దాని కొరకు అంబేద్కర్ ఆశయాన్ని సాధించే దాని కొరకు మనం తీవ్ర స్థాయిలో ప్రజలను చైతన్యం చేసి ఈ సమాజాన్ని ముందుకు తీసుకురావాల్సిన అవసరం మనందరి మీద ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ సుంకర సుధాకర్, కొనిజర్ల మండల కార్యదర్శి చెరుకుమల్ల కుటుంబరావు కొప్పుల కృష్ణయ్య కొంగర సుధాకర్ అమరనేని కృష్ణ చెరుకుమల్లె పురుషోత్తం, చెరుక మల్లీ రాధా కంపసాటి శివరామకృష్ణ, చెరుకుపల్లి మోహన్ రావు పాపాగంటి ఆశీర్వాదం పాపగంటి కోటేశ్వరరావు పాపగంటి జనార్ధన్ సాతుపాటి జమలయ్య కన్నెగంటి శ్రీను భోగిని నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# దళితులే రాజ్యాధికారాన్ని చేజిక్కించుకోవాలన్న అంబేద్కర్ కలలను నిజం చేద్దాం

**అంబేద్కర్ 135 వ జయంతి సభలో పలువురి వ్యాఖ్య**

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఐ చరమంద రాజు**



**సూర్యాపేట(నేరేడుచర్ల) తొలి వార్త 14 :** మండల కేంద్రంలో అంబేద్కర్ మహాశయుని 135వ జయంతి కార్యక్రమాన్ని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన అనంతరం బహిరంగ సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ..... ఎవరైతే సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా వెనుకబడి ఉంటారో వారే దళితులని దళితులే రాజ్యాధికారాన్ని చేపట్టాలన్న అంబేద్కర్ మహాశయుని కలలను నిజం చేసేందుకు అందరూ కంకణ బద్ధులు కావాలని, అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం అంబేద్కర్ మహాశయుని పుణ్యమే అని ఆయన రాసిన ఆర్టికల్ 3 వల్ల నే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని రిజర్వేషన్లు అనేది అంబేద్కర్ కల్పించినవేనని ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించింది కూడా అంబేద్కర్ అనే విషయాన్ని అందరూ గుర్తించాలని రిజర్వేషన్ అనేది విద్య కొరకు ఉద్యోగుల కొరకు రాజకీయాల కొర కుఅయితే రాజకీయాలకు మాత్రమే పరిమితి ఉంటుందని విద్యా ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్లకు పరిమితి లేదని వారు అన్నారు.సభకు అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీన రాపోల్ నవీన్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఐ చరమందరాజు తాసిల్దార్ సురిగి సైదులు బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత కౌన్సిలర్లు దొండపాటి అప్పిరెడ్డి ఎస్ కె హుస్సేన్ ఎస్ కే ఖలీల్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు పారేపల్లి శేఖర రావు జనసేన జిల్లా అధ్యక్షుడు సరికొప్పుల నాగేశ్వరరావు పెరుమాళ్ల సతీష్ పల్లెపంగ నాగరాజు రామ్ సైదులు జింకల భాస్కర్ చిలక రాజు శ్రీను కొమ్రరాజు వెంకట్ బాల వెంకటేశ్వర్లు ఎస్సై రవీందర్ నాయక్ అవిరేండ్ల నాగేందర్ దిర్శం.

# టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి

**లౌకిక రాజ్యాంగ పరి రక్షనే అంబేద్కర్ కు ఘనమైన నివాళి.**

**నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి టీఎస్ యుటిఎఫ్.**



**ఖమ్మం ఏప్రిల్ 14 తొలి వార్త :** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ( టీఎస్ యుటిఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు. స్థానిక యుటిఎఫ్ భవన్ వద్ద అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ రంజాన్ పారుపల్లి నాగేశ్వరరావు పూలమాల తో ఘన నివాళులు అర్పించడం అయినది. అనంతరం స్థానిక జడ్పీ సెంటర్ కు చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తితో విద్యారంగాన్ని బలోపేతం చేయాలని, నూతన జాతీయ విద్యా విధానం తీవ్రంగా నష్టదాయకంగా ఉందని దానిని వెంటనే రద్దు చేసే వరకు అవిశ్రాంతంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పిల్లలందరికీ సమానమైన నాణ్యమైన విద్య అందించటానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని అన్నారు. విద్యారంగా ప్రైవేటీకరణ కార్పోరేటీకరణ కాషాయీకరణ, కేంద్రీకరణ విధానాలను తీవ్రంగా నిరసించారు. రాజ్యాంగ మౌలిక అంశాలైన పెటారాలిజం లౌకికవాదం, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం న్యాయశాఖ స్వతంత్రులను కాపాడుకోవాలని అప్పుడే దేశ సమైక్యత సమగ్రత కొనసాగుతుందని తెలియజేశారు. భారత రాజ్యాంగం లౌకిక చరిత్రను వక్రీకరించి మతపరమైన భావజాలంతో సిలబస్సు పాఠ్యపుస్తకాలను రూపొందిస్తున్నారని, రాజ్యాంగాన్ని కాపాడుకో వలసిన బాధ్యత పౌరులందరి పైన ఉందని, రాజ్యాంగమే సర్వోన్నతమైనదని, రాజ్యాంగ బౌలిక లౌకిక స్వభావాన్ని సంరక్షించుకోవడంతోపాటుగా, రాజ్యాంగ లక్ష్యాలను ముందుకు తీసుకువెళ్లడమే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు అర్పించే నిజమైన నివాళి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రస్తుత పూర్వ నాయకులు వీరబాబు రాజశేఖర్ రామ్దాస్ బుర్రి వెంకన్న సమీ రాంబాబు సురేష్ నాగేశ్వరరావు ఉద్దండు రామకృష్ణ సుధాకర్ శారద సర్వర్ కృష్ణారావు గురవయ్య శ్రీనివాసరావు కృష్ణయ్య బాబు కోటయ్య నాగేశ్వరరావు అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ లో భారతరత్న డా:బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**డా:బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో 135 జయంతి వేడుకలు**





**చౌటుప్పల్,ఏప్రిల్ 14 (తొలివార్త) :** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపాలిటీ చైర్మన్ మొదుగల పావని రమేష్ గౌడ్,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య పాల్గొన్నారు.అనంతరం చైర్మన్ చేతుల మీదుగా మెగా రక్తదాన శిబిరం ప్రారంభించారు.ఈ రక్తదాన శిబిరంలో 40 మంది స్వచ్ఛందంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ అంబేద్కర్ దళితులకే కాకుండా సంపంద వర్గాలకు న్యాయం చేసిన వ్యక్తి అని కొనియాడారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక సామాజిక సంస్కర్త, న్యాయవేత్త,ఆర్థికవేత్త, రచయిత,బహుభాషావేత్తపండితుడు మరియు వివిధ మతాల ఆలోచనాపరుడు.1936 ఆగస్టు 15న,ఆయన అణగారిన వర్గాల ప్రయోజనాలను కాపాడటానికి ఎక్కువగా శ్రామిక వర్గ ప్రజలను కలిగి ఉన్న ఇండిపెండెంట్ లేబర్ పార్టీని స్థాపించారు.1942 సంవత్సరంలో ఆయన భారత గవర్నర్ జనరల్ కార్యనిర్వాహక మండలిలో కార్మిక సభ్యుడిగా నియమితులయ్యారు.1946 సంవత్సరంలో ఆయన బెంగాల్ నుండి రాజ్యాంగ సభకు ఎన్నికయ్యారు.అదే సమయంలో అతను తన"శూద్రుడు ఎవరు?"అనే పుస్తకాన్ని ప్రచురించి, ప్రచురించారు.స్వాతంత్ర్యం తరువాత1947 సంవత్సరంలో దేశ మొదటి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ మొదటి మంత్రివర్గంలో ఆయన న్యాయ మరియు న్యాయ మంత్రిగా నియమితులయ్యారు.కానీ 1951 సంవత్సరంలో కాశ్మీర్ సమస్య,భారతదేశ విదేశాంగ విధానం మరియు హిందూ కోడ్ బిల్లుకు సంబంధించి ప్రధాన మంత్రి నెహ్రూ విధానంతో విభేదాలను వ్యక్తం చేస్తూ ఆయన మంత్రి పదవికి రాజీనామా చేశారు.రాజ్యాంగ ముసాయిదా కమిటీకి డాక్టర్ అంబేద్కర్ చైర్మన్‌గా ఉన్నారు.ఆయన మూడు రౌండ్ టేబుల్ సమావేశాలలో పాల్గొన్నారు.1932 సంవత్సరంలో డాక్టర్ అంబేద్కర్ మహాత్మా గాంధీతో "పూనా ఒప్పందం"పై సంతకం చేశారు,దీని ద్వారా దళిత తరగతులకు ప్రత్యేక ఓటర్లను డిమాండ్ చేసే ఆలోచనను ఆయన విరమించుకున్నారు.1952 సంవత్సరంలో కొలంబియా విశ్వవిద్యాలయం అతనికి ఎల్.ఎల్.డి డిగ్రీని ప్రదానం చేసింది.1955లో ఆయన 'భాషా స్థితిపై ఆలోచనలు' అనే పుస్తకాన్ని ప్రచురించారు.1990 సంవత్సరంలో ఆయనకు భారతదేశ అత్యున్నత "భారతరత్న"పురస్కారం లభించిందన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బోదుల లింగస్వామి,ప్రధాన కార్యదర్శి ఆరుట్ల శేఖర్,మాజీ కౌన్సిలర్ కొరగొని లింగస్వామి,బోయ రామచంద్రం,ఆరుట్ల నర్సింహా,బోదుల రామచంద్రం,పురు శంకర్, ఉదరి నరేష్,పురు నరేష్,బోదుల స్వామి,బోదుల శ్యామ్,బోదుల గణేష్,ఆరుట్ల రాజు,సాయి జీవన్,శశికిరణ్, విగ్నేష్,రాకేష్,వంశీ, మహిపాల్,బబ్లు ఎమ్మార్పీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి,బోయ రాము,చింతల సాయిలు, పస్తం గంగ రాములు,ఉదరి నరసింహ,అంబేద్కర్ వాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేజీ సిరిపురంలో బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**బైకు ర్యాలీలతో, నినాదాల తో బాబా సాహెబ్ అంబేద్కర్ కి నివాళులర్పిస్తూ సాగిన ఉత్సవ వేడుక.**



**వైరా ఏప్రిల్ 14 తొలి వార్త :** కేజీ సిరిపురం గ్రామంలో నవభారత నిర్మాణ భారత రాజ్యాంగ రూపకర్త, భారతదేశంలో పీడిత వర్గాల హక్కుల ప్రదాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను వైరా మండలం కేజీ సిరిపురం గ్రామంలోని, సిరిపురం ప్రోగ్రెసివ్ పీపుల్స్ అంబేద్కర్ అభిమానుల మిత్రమండలి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది. కేజీ సిరిపురం లో గల అంబేద్కర్ విగ్రహం దగ్గర నుంచి సిరిపురం గ్రామంలోని అన్ని వీధుల్లో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీతో జై భీమ్ నినాదాలు చేస్తూ ముందుకు సాగటం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైరా మండల సభ్యులు పోలీస్ పుప్పాల రామారావు హాజరై డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానం ఈ సమకాలీన సమాజంలోని చాలా అవసరం ప్రతి ఒక్కరు కూడా బాధ్యతతో తన ఆశయానికి అనుగుణంగా భారతదేశ నవనిర్మాణంలో భాగస్వామ్యం అవ్వాలని తెలియజేశారు. అదేవిధంగా గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ సత్తుపల్లి శ్రీనివాసరావు జంగా పుష్పావతి మరియు వార్డ్ మెంబర్లు దుద్దుకూరి అనిల్ షేక్ జమీల్ నారపోగు కాటమ్మ పింగళి తిరపయ్య నారపోగు నాంచారయ్య కూడా తమ తమ సందేశాలను తెలియజేస్తూ, గ్రామంలోని ప్రతి ఒక్కరు కూడా సామాజిక స్పృహతో చైతన్యవంతమై అభివృద్ధి బాటలు నడవాలని అదే బాబాసాహెబ్ అంబేద్కర్ కి మనమిచ్చే ఘనమైన నివాళి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక సభ్యులు తడికమల నాగేశ్వరరావు, ఇనపనూరి ముత్తయ్య తాటి శ్రీను, సోషల్ వర్కర్ల లతీఫ్, సిరిపురం ప్రోగ్రెసివ్ పీపుల్స్ బాబాసాహెబ్ అంబేద్కర్ యువజన నాయకులు నారపోగు నాగరాజు, వంకాయల సీతారామరాజు కొత్తపల్లి కిరణ్ కుమార్ నారపోగు నాగరాజు మతిపోగు నవీన్, నారా పోగు పవన్ నారా పోగు శ్రీధర్ తడికమల్ల శివ నారపోగు రంజిత్ కుమార్ నారపోగు ఉపేందర్ నారపోగు ఉదయ్ కుమార్ కొత్తపల్లి అర్జున్ రావు, నారపోగు శ్రీనివాస్ తడికమల్ల జగన్ నారపోగు వెంకట్ తడికమళ్ళ నాగ శేషు తడికమల్ల నాగేశ్వరరావు తాటి వంశీ ఆజాద్, మరియు సెక్రెటరీ నాగ శేషారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాటూరి నాగేశ్వరరావు సొసైటీ చైర్మన్ గాలి శ్రీనివాసరావు గ్రామ పార్టీ అధ్యక్షులు కురుకుల ప్రసాద్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సాగినేని నాగు బొడ్డు హుస్సేన్ కురుకుల గోపి, బిఆర్ఎస్ నాయకులు నారపోగు అయోధ్య మాజీ గ్రామ సర్పంచ్ తాటి వెంకటేశ్వర్లు అంగన్వాడి ఉద్యోగులు ఆశ కార్యకర్తలు గ్రామ పాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

RNI : TGTEL/25/A0357
ప్రజా గళం మా కలం.....
www.tolivaartha.com
తెలుగు దిన పత్రిక
www.epaper.tolivaartha.com

## గ్రామ పంచాయతీ లో ఘనంగా అంబేద్కర్ జయంతి

### సర్పంచ్ బాదం వెంకటేశ్వరరెడ్డి



**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు ఏప్రిల్ 14 (తొలివార్త ) :** బూర్గంపాడు మండల పరిధిలో లక్ష్మీపురం గ్రామ పంచాయతీ కార్యాలయం యందు డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ జయంతి సర్పంచ్ బాదం వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమనికి సర్పంచ్ బాదం వెంకటేశ్వర రెడ్డి, సెక్రటరీ విజయ్, 7వ వార్డ్ నెంబర్ ఎటుకూరు కోటయ్య, వాళ్ళోజు నవీన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణసాగర్ గ్రామంలో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు ఏప్రిల్ 14 (తొలివార్త ) :** బూర్గంపాడు మండలం కృష్ణసాగర్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు సర్పంచ్ తాటి వాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చబడ్డాయి. అణగారిన వర్గాల జీవితాలలో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని జాతీయ మాల మహానాడు జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పుట్టి శ్రీనివాసరావు మాల మహానాడు పినపాక నియోజకవర్గ ఇన్‌చార్జ్ పిల్లి రవివర్మ అన్నారు.వారి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కృష్ణ సాగర్ సర్పంచ్ తాటి వాణి, ఉప సర్పంచ్ భూక్య మోహన్ రావు, బి ఆర్ ఎస్ మాజీ సర్పంచ్ కోడియం వెంకటేశ్వర్లు, సెక్రటరీ నాగిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బోడ దివ్య పాల్గొన్నారు.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని, సమాజంలో సమానత్వం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోబి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు అంతోటి రమేష్, ఐటీసీ మాల కమ్యూనిటీ అధ్యక్షులు బొప్పని ప్రభాకర్ రెండవ వార్డ్ నెంబర్ ఉసిల్ల రాజేష్, అంతోటి నాగ రాజ్, గుర్రం సురేష్, ఈర్రి వెంకన్న, కొట్టే భాస్కర్. పిల్లలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీపురం సమీపంలో రోడ్డు ప్రమాదం ఒకరికి తీవ్ర గాయాలు

### అతి వేగమే ఇ ప్రమాదం



**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు ఏప్రిల్ 14 (తొలివార్త ) :** మంగళవారం ఉదయం సుమారు 8 గంటల సమయంలో బూర్గంపాడు మండల పరిధిలోగల పోలవరం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు తీవ్రంగా గాయ పడ్డారు. ఏన్కూర్ మండలం,జన్నారం గ్రామానికి చెందిన వెంగళరావు రామవరం లో నివాసం ఉంటున్నాడు. భద్రాచలం ఆర్టీసీ డిపోలో డ్రైవర్ గా ఉద్యోగం చేస్తున్నారు. డ్యూటీ కి వెళ్తున్న క్రమంలో అతివేగంగా వచ్చిన గుర్తుతెలియని వాహనం అతను ప్రయాణిస్తున్న బైకును ఢీ కొట్టి ఆగకుండా వెళ్ళిపోయింది.ఈ ఘటనలో వెంగలరావు తీవ్ర గాయాలకు గురయ్యారు. స్థానికులు వెంటనే 108కు సమాచారం అందించగా, ఈఎంఎటి జ్యోతి , పైలెట్ విజయ్ భాస్కర్ సంఘటనా స్థలానికి చేరుకొని బాధితునికి ప్రాథమిక చికిత్స అందించి భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం బాధితుని పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమా చారం.ఇటీవల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని స్థానికులు సూచిస్తున్నారు. వేగ నియంత్రణ పాటిం చడం,జాగ్రత్తగా వాహనాలు నడపడం ద్వారా ఇలాంటి ప్రమాదాలను నివారించ వచ్చని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా అధికారులు రోడ్డు భద్రత చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను పాటించండి

### ఎస్ జి పి ఏ టి జిల్లా అధ్యక్షులు పరిష పుల్లయ్య.



**ఖమ్మం ఏప్రిల్ 14 తొలి వార్త :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన బాటలో పెన్షనర్ల హక్కుల సాధనకై పోరాటం సాగిస్తామని, అంబేద్కర్ ఆశయాలు చిత్త శుద్ధితో పాటించడమే అంబేద్కర్ కు నిజమైన స్మరణ అవుతుందని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఎస్జీపి ఏటి జిల్లా అధ్యక్షులు పరిష పుల్లయ్య తెలిపారు. మంగళవారం నాడు ఎస్ జి పి ఏ టి జిల్లా కార్యాలయం కృషి భవన్ లో రాజ్యాంగ రూపశిల్పి భారతరత్న బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పరీక్ష పుల్లయ్య రవి కుమార్ లు పూలమాలతో అలంకరించారు. దేశంలో ప్రజలందరికీ సమాన హక్కులు, అట్టడుగు వర్గాలలో అక్షరాస్యత మనిషిని మనిషిగా చూసే సమాజం కోసం అంబేద్కర్ కలలు కన్నారని, వక్తలు రాయల రవికుమార్, అంజన రాజు ప్రసాదరావు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ జి పి ఏ టి జిల్లా నాయకులు కనపర్తి వెంకటేశ్వర్లు తాడి అంజలి పెద్దమల్ల సత్యనారాయణ కొలికొండ శరత్ బాబు, బెల్లం రాధాకృష్ణమూర్తి ఉడుగు సుధాకర్, హుస్సేన్ చాపల మడుగు సుధాకర్ శిథిరాల వెంకటేశ్వరరావు ఆదినారాయణ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ 135వ జయంతి వేడుకలు



**భద్రాద్రి జిల్లా ఏప్రిల్ 14 (తొలి వార్త) :** అశ్వాపురం మండల పరిధిలోని మల్లెలమడుగు గ్రామపంచాయతీలో మంగళవారం నాడు జరిగిన డాక్టర్, బాబా సాహెబ్,135 వ జయంతి వేడుకలకు ముఖ్య అతిథులకు హాజరై భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించిన మండల తహసిల్దార్ సూర్యప్రకాష్, ఎంపీడీవో ముత్యాలరావు, సీ ఐ అశోక్ రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ రాజేశ్వర రావు, ఎంఈవో వీరస్వామి, కార్యాలయం యూ డీ సీ పద్మావతి, గ్రామపంచాయతీ సర్పంచ్ మచ్చా నరసింహారావు, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, ఉప సర్పంచ్ గాడిద మహేష్, ఈ కార్యక్రమంలో మల్లెల మడుగు గ్రామ పెద్దలు గ్రామపంచాయతీ సిబ్బంది, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా భారతరత్న , రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు ఏప్రిల్ 14 (తొలివార్త) :** బూర్గంపాడు మండల వ్యాప్తంగా భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది. సారపాక మేజర్ గ్రామపంచాయతీ లో సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో జమల రెడ్డి ,ఎస్సై మేడ ప్రసాద్, ఎంఈఓ ఏదో సింహరాజు పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషోర్ శివరాం నాయక్ ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో సారపాక గ్రామంలో ఇంటర్మీడియట్లో అత్యధిక మార్కులు సందించిన విద్యార్థిని విద్యార్థులకు శాలువాలతో సత్కరించడం జరిగినది. అంతేకాకుండా వెంకటరమణ సేవా సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చందు నాయక్ వెంకటరమణ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు. మరియు సారపాక ప్రధాన కూడలి వద్ద వివిధ రాజకీయ పార్టీ నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగినది. మేజర్ గ్రామపంచాయతీ మొరంపల్లి బంజర్ లో మాజీ జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. అంతేకాకుండా, నాగినేని ప్రోలు రెడ్డిపాలెంలో ఎం కె ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అంబేద్కర్ జయంతినీ ఘనంగా నిర్వహించడం జరిగినది.వివిధ గ్రామాలలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది.

### హొంగర్గా లో అంబేద్కర్ జయంతి సందడి సర్పంచ్ ఉదయభాస్కర్ ఆధ్వర్యంలో కార్యక్రమం



**నిజాంబాద్ జిల్లా ఏప్రిల్ 14 ( తొలి వార్త) :** నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం హొంగర్గా గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఈరోజు గ్రామ సర్పంచ్ ఉదయభాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భ ంగా గ్రామంలో అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు కార్యక్రమానికి గ్రామ ప్రజలు మహిళలు యువకులు హాజరై అంబేద్కర్ సేవలను గుర్తు చేసుకున్నారు సర్పంచ్ ఉదయభాస్కర్ మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన మార్గం ఇప్పటికీ సమాజానికి అవసరం ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను పాటించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుర్కి గోపాల్ వార్డు సభ్యులు ఆశ వర్కర్లు అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లికార్జున ఒలంపియాడ్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ వేడుకలు






**చౌటుప్పల్,ఏప్రిల్ 14 (తొలివార్త) :** చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఉన్న మల్లికార్జున ఒలంపియాడ్ స్కూల్లో మంగళవారం గ్రాడ్యువేషన్ డే వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ విచ్చేసి చిన్న పిల్లలకు సర్టిఫికెట్లు వారి చేతుల మీదుగా అందజేశారు.అనంతరం చైర్మన్ పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు, చిన్నతరం నుండి విద్యని నిరంతరం అభ్యసించే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు అందుకుంటారని చిన్నపిల్లలని క్రమశిక్షణ ఉన్నత విలువలతో కూడిన విద్యని అందించడం ద్వారా సమాజంలో ఉన్నత పదవులలో ఉండి సమాజానికి సేవ చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోశిక వినయ్,18వ వార్డు కౌన్సిలర్ బుడ్డ సురేష్,మండల విద్యాధికారి ఇ.గురువారావ్,మల్లికార్జున హై స్కూల్ చైర్మన్ మారపల్లి మల్లారెడ్డి,డైరెక్టర్లు భీమిడి ధరణి,మారెపల్లి తేజస్విని,ప్రిన్సిపాల్ కన్నయ్య మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సిపిఐ( ఎం) సానుభూతిపరుడు మద్దినేని వెంకటేశ్వర్లు మృతి

### నివాళులర్పించిన సిపిఐ( ఎం) జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు



**కొణిజర్ల ఏప్రిల్ 14 తొలి వార్త :** కాచారం గ్రామ పంచాయతీ పరిధిలోని పాతకాచారం గ్రామ నివాసి మద్దినేని వెంకటేశ్వర్లు బైస్ 67 సంవత్స రాలు అనారోగ్యంతో సోమవారం సాయంత్రం 6:30 గంటలకు చనిపోయారు. అట్టి వార్త తెలుసుకున్న సిపిఐ ఎం జిల్లా నాయకులు కొనిజర్ల మండలం వైరా టౌన్ నాయకులు మద్దినేని వెంకటేశ్వర్ రావు మృతదేహాన్ని సందర్శించి పూలమానులు వేసి ఘన నివాళులర్పించారు. సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు కొప్పుల కృష్ణయ్య బొంతు రాంబాబు, మద్దినేని వెంకటేశ్వర్లు కి సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియపరుస్తూ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ సుంకర సుధాకర్, పార్టీ కొనిజర్ల మండల కార్యదర్శి చెరుకు మల్ల కుటుంబరావు, రైతు సంఘం వైరా డివిజన్ రైతు సంఘం నాయకులు చింత నిప్పు చలపతిరావు, కొంగర సుధాకర్ వంతు సమత తోట కృష్ణవేణి చెరుకుమల్ల రాధ అమరనేని కృష్ణ, చింత నిప్పు నరసింహారావు చెరుకుమల్ల పురుషోత్తం, చెరుకు మల్ల మోహన్ రావు పాపాగంటి హక్కులు, కంపసాటి శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మాటికీ ఆది నుండి ఆ ప్రధాన సెంటర్ ను టిడిపి సెంటర్ అంటారు

### మండల టిడిపి అధ్యక్షుడు తుళ్లూరి ప్రకాష్



**భద్రాద్రి జిల్లా ఏప్రిల్ 14 (తొలి వార్త) :** అశ్వాపురం మండల కేంద్రంలోనీ టిడిపి కార్యాలయం నందు,అశ్వాపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, మేజర్ గ్రామపం చాయతీ ఉప సర్పంచ్, తుళ్లూరి ప్రకాష్, విలేకరులతో మాట్లాడుతూ, మండల ప్రజలకు ముఖ్య విజ్ఞప్తి. అశ్వాపురం మండల కేంద్రంలోనీ బస్సులు ఆపుచున్న సెంటర్ లో, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఆ సెంటర్ నందు పార్టీ ఆఫీసు ఉండటంచేత, పార్టీ కార్యకలాపాలు చేపట్టుట చేతనో ఆ సెంటర్ కు టిడిపి సెంటర్ అని పిలుస్తారు, మంగళవారం నాడు డాక్టర్ బి.ఆర్, అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమంలో ఆ సెంటర్ కు కొత్తగా అంబేద్కర్ సెంటర్ అని నామకరణం చేశారు.అశ్వాపురం మండలం కాకుండా చుట్టూవున్న మండలాల ప్రజలకు అందరికీ తెలిసిన, పిలుచుకునే పేరు టిడిపి సెంటర్ అని, కానీ ఈ రోజు అంబేద్కర్ సెంటర్ అని ఎందుకు పేరు చెప్పారో అర్థం కావడంలేదు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మండల కేంద్రంలో జరుపుకోవటం చాలా సంతోషకరమని అన్నారు, ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అంటే తెలుగుదేశం పార్టీ నాయకులకు గానీ మాకు చాలా గౌరవం ఉంది అది ముమ్మాటికీ టిడిపి సెంటరే,ప్రజల గుండెల్లో నిలిచిన పేరును ఎవరూ చెరపలేరు, ఇది ముమ్మాటికీ నిజం.

## ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

### ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



**భద్రాద్రి జిల్లా ఏప్రిల్ 14 (తొలి వార్త) :** భద్రాచలం పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం జరిగిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, దేశ తొలి న్యాయ శాఖ మంత్రి, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్,135 వ జయంతి వేడుక సందర్భంగా భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, ముఖ్య అతిథిగా హాజరై, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి ఘనంగా పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, మాట్లాడుతూ సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం అనే విలువలను భారత సమాజానికి అందించి, ప్రతి మనిషి గౌరవంతో జీవించే హక్కు కల్పించిన మహోన్నత నాయకుడు అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల వర్గాల కులాల వారికి రిజర్వేషన్లు కల్పించిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన గురించి కొనియాడారు, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ, సమానత్వ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, ఉప సర్పంచ్ రత్నం కవిత, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వరుసగా రెండో సాధారణ ప్రసూతి



**నూతనకల్.. ఏప్రిల్ 14 (తొలి వార్త) :** మండల కేంద్రంలోనిప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది మెరుగైన సేవలు ఫలితంగా ఏప్రిల్ నెలలోనే వరుసగా రెండో సాధారణ ప్రసూతి విజయవంతంగా నిర్వహిం చారు. గర్భిణికి సకాలంలో వైద్య సేవలు అందించడంతో తల్లి, శిశువు ఆరోగ్యంగా ఉన్నారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారిణి కీసర ఆశ్రిత మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో సురక్షిత ప్రసూతుల కోసం ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులను వినియోగించుకోవాలని సూచించారు. మంగళవారం మండల కేంద్రానికి చెందిన ఉప్పుల శైలజ ఉదయం ఐదు గంటలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాయిన్ అయ్యారని 9 గంటలకు సాధారణ ప్రసూతి చేయడంతో మగ పాపకు జన్మనిచ్చింది తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్లు తెలిపారు నర్సింగ్ సిబ్బంది, ఆశా కార్యకర్తల సమన్వయంతో ఈ విజయాన్ని సాధించామని తెలిపారు స్థానిక సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ వైద్య బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో చరన్ నాయ క్ శైలజ ప్రియాంక చిన్ని జ్యోతి రేణుక తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన సర్పంచ్ లింగన్న



**నూతనకల్... ఏప్రిల్ 14 (తొలి వార్త) :** మండల పరిధిలోని దిర్శన పల్లి ఎక్స్ రోడ్ వద్ద వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని దిర్శన పల్లి సర్పంచ్ పాండవుల లింగన్న మంగళవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఈ చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, యువకులు మహిళలు పెద్ద పాల్గొన్నారు.

## నెహ్రూ నగర్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

### ముఖ్య అతిథిగా పాల్గొన్న పుప్పాల భాస్కర్



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, ఏప్రిల్ 14,తొలి వార్త ప్రతి నిధి :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం ఉమ్మడి సూరారం డివిజన్ పరిధిలోని నెహ్రూ నగర్ లో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. దళిత సంఘాల నాయకులు ప్రశాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జి ఏచ్ ఎం సి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పుప్పాల భాస్కర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం జై భీమ్ జండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. రాజ్యాంగం ద్వారా ఆయన కల్పించిన హక్కులు నేడు అణగారిన వర్గాలకు రక్షణ కవచంలా ఉన్నాయని పేర్కొన్నారు. బాబాసాహెబ్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఫిరోజ్ సాధన స్కూల్ కరస్పాండెంట్ ప్రవీణ్ రెడ్డి లీగల్ సెల్ నాయకులు చిక్కులే మధు బాబు , రాంబాబు , కిరణ్ సాగర్ , విఠల్ , శివ కుమార్ ముకుంద రావు రవికుమార్ మరియు బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత హెల్త్ క్యాంప్ కార్యక్రమంలో పాల్గొన్న తాజా మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, ఏప్రిల్ 14,తొలి వార్త ప్రతి నిధి :** సనా చారిటబుల్ ట్రస్ట్, ఎం ఎన్ జె ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ మరియు బాలకృష్ణ స్కూల్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత హెల్త్ క్యాంప్ కార్యక్రమంలో పాల్గొన్న తాజా మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ బాలకృష్ణ , అకాడమిక్ డైరెక్టర్ శ్రీమతి ప్రత్యూష , ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు , బస్తీ పెద్దలు మరియు మహిళా నాయకురాలు త్రివేణి పాల్గొన్నారు.ముఖ్యంగా మహిళల ఆరోగ్యం కోసం ఏర్పాటు చేసిన ఈ క్యాంప్ ఎంతో ప్రయోజనకరమైనది. దీని ఉపయోగాలు:ఖరీదైన పరీక్షలు ఉచితంగా: బయట దాదాపు ₹20,000 విలువ చేసే మామోగ్రామ్ మరియు పాప్ స్మియర్ పరీక్షలను ఇక్కడ పూర్తిగా ఉచితంగా అందిస్తున్నాము. ముందస్తు గుర్తింపు :మహిళల్లో వచ్చే ప్రాణాంతక క్యాన్సర్ వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించి, తగిన చికిత్స పొందేలా ఈ పరీక్షలు ఎంతో దోహదపడతాయి.అవగాహన: నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో ఆరోగ్యం పట్ల సరైన అవగాహన పొందే అవకాశం ఉంటుంది.ఇప్పటికే 200 మందికి పైగా మహిళలు ఈ అవకాశాన్నివినియోగించుకున్నారు. ఈ ఉచిత సదుపాయం ఈరోజు సాయంత్రం 5:00 గంటల వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది.కావున, బస్తీలోని మహిళలు ఆలస్యం చేయకుండా సాయంత్రం 4 నుంచి 5 గంటల లోపు వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని కోరుతున్నాను. వెళ్లేవారు తప్పనిసరిగా మీ ఆధార్ కార్డువెంట తీసుకెళ్లగలరు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, ఏప్రిల్ 14,తొలి వార్త ప్రతి నిధి :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రగతి నగర్ మరియు సాయి నగర్ ప్రాంతాల్లో డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ కొలన్ హన్మంత్ రెడ్డి మరియు మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి అనంతరం ఆయన మాట్లాడుతూ,భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ సమానత్వానికి ప్రతీక. ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయంగా ఉండాలి. వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమైనవిఅని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు యువజన నాయకులు పాల్గొన్నారు.

## చిన్న గోపతి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి ఉత్సవాలు.

### కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ సవల నాగేశ్వరరావు.

### సిపిఐఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు



**కొనిజర్ల ఏప్రిల్ 14 తొలి వార్త :** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు కొనిజర్ల మండలంలోని చిన్న గోపతి గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ ఉత్సవాలను అంబేద్కర్ యువజన సంఘం, నవజ్యోతి యోజన సంఘం, గ్రామ సర్పంచ్ సవల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో లింగాల చిన్నదానయ్య అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సిపిఐఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, పిసిసి సభ్యులు వడ్డే నారాయణరావు, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కొట్టే రాజశేఖర్, సిపిఐ ఎం మండల కార్యదర్శి చెరుకుమ ల్లి కుటుంబరావు, బోయినపల్లి శ్రీనివాసరావు పాల్గొని ప్రసంగించారు. సిపిఐ ఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పేదరికం నిర్మూలించకుండానే రిజర్వేషన్ ఎత్తివేయాలని చూస్తుందని, ఆ రాజ్యాంగాన్ని మార్చి మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని ప్రయత్నం చేస్తుందని చాప కింద నీరుల మత విద్వేషాలు పెంచుతుందని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగం మీద ఆధారపడి నడిపించాలని ప్రజలందరూ చైతన్యవంతంగా ఆలోచించి అంబేద్కర్ చూపిన మార్గంలో నడవాలని కోరారు. ఈ జయంతి ఉత్సవాలలో సిపిఐ పార్టీ జిల్లా నాయకులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకులు పొట్లపల్లి పెద్దజదయ్య, లింగాల వేదగిరి, గుడిమల్ల దేవ సహాయం బుర్రి గోపయ్య ఉపసర్పంచ్ తమ్మిశెట్టి విజయలక్ష్మి, వార్డ్ మెంబర్లు గ్రామ ప్రజలు మహిళలు పెద్దలు పాల్గొన్నారు. ప్రత్యేక ఆకర్షణంగా యూత్ చిన్నపిల్లలు అంబేద్కర్ జయంతి పాటల డ్యాన్సులు కోలాటం వేశారు.

## మనిషి జీవితంలో మార్పు తెచ్చిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్



**నూతనకల్... ఏప్రిల్ 14 (తొలి వార్త) :** మనసుల జీవితంలో మార్పు తెచ్చిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి తహసిల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీవో సునీత లు అన్నారు మంగళవారం మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేకులు కట్ చేసి అనంతరం మాట్లాడుతూ ప్రజా సంక్షేమం ప్రజా అభివృద్ధికి హక్కులు కల్పించే లక్ష్యంతో బడుగు బలహీన వర్గాల వారికి సమాన హక్కులు కల్పించాలని రాజ్యాంగాన్ని రాసిన అంబేద్కర్ కు మనము రుణపడి ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కమిటీ సభ్యులు కాటేపల్లి దేవకుమార్ నకరికంటి వెంకన్న సర్పంచులు మహేశ్వరం మల్లికార్జున్ గుగులోత్ కృష్ణ నాయక్ శంకర్ నాయక్ నాయకులు బొడ్డుపల్లి అంజయ్య గంట నాగయ్య బురెడ్డి సంజీవరెడ్డి పసుల అశోక్ యాదవ్ నకిరేకంటి మధు సురేందర్ చంద్రారెడ్డి దంతాల వెంకటయ్య రాజు మండల వైద్యాధికారి కీసర ఆశ్రిత అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డా:బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలే సమాజానికి మార్గదర్శకం

**బోడంగిపర్తిలో ఘనంగా విగ్రహా ఆవిష్కరణ**

**ముఖ్య అతిధిగా పాల్గొన్న మునుగోడు మాజీ ఎమ్మెల్యే**

**కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**



**చండూర్,ఏప్రిల్ 14 (తొలివార్త) :** మునుగోడు నియోజకవర్గం చండూర్ మండలం బోడంగిపర్తి గ్రామంలో భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులు అర్పించారు.ఈ విగ్రహ ఏర్పాటుకు ఆర్థిక సహకారం అందించిన ప్రభాకర్ రెడ్డిని గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు, యువత,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి అందించిన రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కులు కల్పించే మహత్తర గ్రంథమని పేర్కొన్నారు.సమాజంలో ఉన్న వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ ఆలోచనలు మార్గదర్శకంగా నిలుస్తాయని చెప్పారు.ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించి,సమానత్వంన్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.అదే విధంగా తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మునుగోడు నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు గుర్తుచేశారు.గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు,తాగునీటి సదుపాయాలు,విద్యుత్ సరఫరా,పాఠశాలల అభివృద్ధి వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. బోడంగిపర్తి గ్రామంతో సహా పరిసర గ్రామాల అభివృద్ధికి కృషి చేసినట్లు పేర్కొన్నారు.భవిష్యత్తులో కూడా నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటానని,గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవి కుమార్ గౌడ్, మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,గ్రామ పెద్దలు పాల్గొని అంబేద్కర్ గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సంకల్పించారు.

# భద్రాచలం పట్టణ కేంద్రంలో ఘనంగా డా. బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,**

**అటవీ శాఖ చైర్మన్ పోదెం వీరయ్య**

**భద్రాద్రి జిల్లా ఏప్రిల్ 14 (తొలి వార్త) :** భద్రాచలం పట్టణ కేంద్రంలో మంగళవారం నాడు జరిగిన అంబేద్కర్ సెంటర్ నందు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, దేశ తొలి న్యాయ శాఖ మంత్రి, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కి ఘనంగా పూలమాలలు వేసి, నివాళులు అర్పించిన భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ చైర్మన్, పోదెం. వీరయ్య భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ ఉప సర్పంచ్ రత్నం కవిత,లు కలిసి ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ కి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఈ సందర్భంగా భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ చైర్మన్ పోదెం వీరయ్య, వారు ఇరువురు మాట్లాడుతూ,సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం అనే విలువలను భారత సమాజానికి అందించి, ప్రతి మనిషి గౌరవంతో జీవించే హక్కు కల్పించిన మహోన్నత నాయకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, అని అని ఆయన గురించి కొనియాడారు.ఆయన చూపిన మార్గంలో నడుస్తూ, సమానత్వ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, ఉప సర్పంచ్ రత్నం కవిత, ఎస్టి, ఎస్ సి, బి సి జేఏసీ నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వివిధ దళిత సంఘాల నాయకులు, మేధావులు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, యూత్ నాయకులు, మహిళలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా అంబేద్కర్ జయంతి

**మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు**

**మాధవ నగర్ కాలనీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్**



**ఎల్బీనగర్ తొలి వార్త ప్రతినిధి :** బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా బైరామలగూడ మరియు కర్మాన్ ఘాట్ చౌరస్తాల్లో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సంఘ నాయకులు నరేష్, రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకల్లో "లింగోజిగూడ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు," సినీ నటులు పసునూరి శ్రీనివాస్ గుప్త, "మాధవ్ నగర్ కాలనీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్" తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అలాగే పప్పీ సుధాకర్, సురేష్, సుందూరు సతీష్, వెంకటేష్ మరియు వివిధ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ సమాజంలో సమానత్వం, న్యాయం కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన -సిపిఐ నాయకులు



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, ఏప్రిల్ 14,తొలి వార్త ప్రతి నిధి :** అంబేద్కర్ జయంతి సందర్భంగా సిపిఐ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట డివిజన్ లోని వివిధ ప్రాంతాలలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమా లలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ మండల కార్యదర్శి స్వామి సహాయ కార్యదర్శి హరినాథ్ రావు సిపిఐ నాయకులు నరసింహారెడ్డి, వెంకటేష్, బక్కరి మల్లేష్, మహేందర్, కే శ్రీనివాస్, శ్రీనివాస్ చారి,యువజన సంఘం అధ్యక్షుడు సంతోష్ రెడ్డి,సిపిఐ నాయకులు కొండయ్య, యాదగిరి, అరవింద్, సామెల్, రాములు, బాలాజీ, విజయ్, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## మెడిగడ్డ తాండలో ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**బాలానగర్,ఏప్రిల్ 14 (తొలివార్త) :** బాలానగర్ మండల పరిధిలోని మెడిగడ్డ తాండ గ్రామ పంచాయతీలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలను మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహానికి సర్పంచ్ ధర్మి లాస్కర్ నాయక్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సర్పంచ్ ధర్మి లాస్కర్ నాయక్ గ్రామ ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ .. ప్రపంచ మేధావి, అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు మన దేశానికి అందించిన రాజ్యాంగం వల్లే నేడు మనమందరం సమాన హక్కులతో జీవిస్తున్నాం. ఆయన కేవలం ఒక వర్గానికే పరిమితం కాకుండా, యావత్ భారతదేశ ప్రగతికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ గారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని విద్యావంతులుగా ఎదగాలి. విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని ఆయన నమ్మారు. గ్రామ పంచాయతీ అభివృద్ధిలో మరియు తాండ సంక్షేమ కార్యక్రమాల్లో అందరూ ఐక్యమత్యంతో ముందుకు సాగాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రమేష్ నాయక్, వార్డు సభ్యులు దీప్ల నాయక్, శంకర్ నాయక్ పాల్గొన్నారు. అలాగే డీలర్ రవి నాయక్, గ్రామ ప్రముఖులు రెడ్యా నాయక్, చందర్ నాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొని బాబాసాహెబ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ వేడుకల్లో తాండ ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జై భీమ్ నినాదాలతో హోరెత్తించారు.

## మెలగూడలో ఘనంగా డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు



**షాద్‌నగర్, ఏప్రిల్ 14 (తొలివార్త) :** ఫరూఖ్ నగర్ మండలం మెలగూడ గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ విస్లావత్ మంగ రవి నాయక్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సర్పంచ్ మంగ రవి నాయక్ మాట్లాడుతూ.. దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో సమానత్వం కోసం ఆయన పడ్డ తపన మరువలేనిదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ రాజు నాయక్,కార్యదర్శి శేఖర్, వార్డు సభ్యుల, సాలవత్ శ్రీనివాసులు, కేతావత్ పర్శ, అంగన్‌వాడీ టీచర్లు మహేశ్వరి, లక్ష్మి పాల్గొన్నారు. అలాగే గ్రామ ప్రముఖులు విస్లావత్ సోమల, వంకదావత్ పీర్య , విస్లావత్ శివరామ్ నాయక్, గోపాల్ నాయక్, వి. హీరా హర్య, సాలవత్ అరవింద్, వడత్య పాండు,సభావత్ సూర్య, పాతలవత్ నీల తదితరులు పాల్గొని నివాళులర్పించారు.ద

# గ్రామ గ్రామాన రాజ్యాంగ పీఠికలు చదవాలి అదే అంబేద్కర్ కు నిజమైన నివాళి

**అందరికీ రాజ్యాంగంపై అవగాహన కల్పించాలి**



**ఖమ్మం ఏప్రిల్ 14 తొలి వార్త :** గ్రామ గ్రామాన రాజ్యాంగ పీఠిన చదవాలని అందరికీ రాజ్యాంగం పై అవగాహన కల్పించాలని అదే అంబేద్కర్ కు నిజమైన నివాళి అని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని ముందస్తుగా సోమవారం సాయంత్రం రఘునాథ పాలెం మండలంలోని పువ్వాడ ఉదయ నగర్ లో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. పూలే అంబేద్కర్ జయంతి మహోత్సవాల కార్యక్రమంలో భాగంగా తలపెట్టిన ఈ కార్యక్రమం సందర్భంగా గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో గుండె సంబంధిత వైద్య నిపుణులు డాక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల సందర్భంగా భారత రాజ్యాంగ పీఠికలను గ్రామ గ్రామాన్ని తీసుకువెళ్లి, ప్రజలకు రాజ్యాంగం పై అవగాహన కల్పించాలని సూచించారు. అదే అంబేద్కర్ కు మనం సమర్పించే నిజమైన నివాళి అని తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ సామాజిక బాధ్యత వహించి ప్లే బ్యాక్ సొసైటీ ద్వారా సామాజిక కార్యక్రమాలను నిర్వహించాలని సూచిస్తూ అందరికీ రాజ్యాంగం పై అవగాహన కలిగించే విధంగా పాటుపడాలని అన్నారు. ఏరా నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్రబాయి మాట్లాడుతూ, అంబేద్కర్ భారత రాజ్యాంగం మన బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం రచించడం మూలాన నీడు మనం రిజర్వేషన్ ఫలాలు అనుభవిస్తున్నామని, అదే స్ఫూర్తితో మహిళ సాధికారత కూడా సాధ్యమని తెలిపారు. వచ్చే ఎన్నికలలో డిలిమెడిటేషన్ ద్వారా మహిళా రిజర్వేషన్ బిల్లు అమల్లో రానున్నదని ఈ సందర్భంగా మనం మన వాటా కోసం సంఘటిత ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. న్యాయవాది షేక్ నజీమా మాట్లాడుతూ రాజ్యాంగ పీఠికలు చదవటంతో పాటు రాజ్యాంగం పై అవగాహన కల్పిస్తూ, అంబేద్కర్ కలలు కన్నా ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టతకు కృషి చేయాలని పిలుపునిస్తూ, అదే అంబేద్కర్ కు మనం అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. వేరా నారీమణుల ఆశయ సాధన సమితి తొలుత జిల్లా కార్యదర్శి స్పందన ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి గ్రామంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు బానోతు బద్రునాయక్, జేఏసీ నాయకులు దాసరి శీను అఖిల్ వీరన్న నాగరాజు శ్రీనివాస్ బత్తుల సుభద్ర నల్లా నాగమణి వినోద సైదమ్మ రంగమ్మ వెన్నెల స్వాతి అరుణమ్మ తిరుపతమ్మ రాజా లోకేష్ విజయ మనోజ్ లక్ష్మి శ్రీనివాస్ స్పందన జ్యోతి సరోజినీ ఉష కోమలా బిందు లతా దేవి జాన్వి తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ ఎస్సీ కమిషన్ (భారత ప్రభుత్వం )నిర్వహించే జాతీయ అంబేద్కర్ 136 వ జయంతి న్యూఢిల్లీలో జరిగే ఉత్సవాలకు

**హాజరైన తెలంగాణ ఎస్సీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ సందీప్**

**కుమార్ దంపతులు ఈశ్వరి హాజరైనారు**




**వలిగొండ, ఏప్రిల్ 14(తొలి వార్త) :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం రెడ్ల రేపాక గ్రామానికి చెందిన కందుల నరసింహ(రిటైర్డ్ పోలీస్) రెండవ కుమారుడు కందుల సందీప్ కుమార్ తెలంగాణ ఎస్సీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీమణి కందుల ఈశ్వరి జాయింట్ సెక్రెటరీ ఢిల్లీలో జరిగిన జాతీయ అంబేద్కర్ 136వ జయంతి ఉత్సవాలు జాతీయ ఎస్సీ కమిషన్ (భారత ప్రభుత్వం) తెలంగాణ ఎస్సీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా కందుల సందీప్ కుమార్ సతీమణి కందుల ఈశ్వరి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ హాజరైనారు భారత ప్రభుత్వం గుర్తింపు పొందిన తెలంగాణ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రటరీ జనరల్ శ్రీ కె. సందీప్ కుమార్ గా న్యూ ఢిల్లీలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఈ రోజు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని భారత ప్రభుత్వం యొక్క నేషనల్ కమిషన్ షెడ్యూల్ కులాల ఆధ్వర్యంలో నిర్వహించి, భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 136 జయంతిని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా శ్రీ సందీప్ కుమార్ డా. బి.ఆర్. అంబేద్కర్ గారికి ఘన నివాళులు అర్పించి, సమానత్వం, సామాజిక న్యాయం మరియు అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలను గుర్తుచేశారు. అలాగే సమాజంలో సమగ్ర అభివృద్ధి కోసం అంబేద్కర్ గారి సిద్ధాంతాలను అనుసరించాల్సిన అవసరాన్ని వివరించారు. తెలంగాణ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్రం మరియు దేశవ్యాప్తంగా అనుసూచిత జాతుల సంక్షేమం, హక్కులు మరియు అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తుందని పునరుద్ఘాటించారు.

# చౌటుప్పల్ బిజేపి మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా డా:బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**మున్సిపల్ అధ్యక్షులు కడారి కల్పనా ఐలయ్య యాదవ్**



**చౌటుప్పల్,ఏప్రిల్ 14 (తొలివార్త) :** భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ అధ్యక్షులు కడారి కల్పనా ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో డాక్టర్:బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో గల అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ముని ్సపల్ జిల్లా ఉపాధ్యక్షులు రమణగౌని శంకరయ్య 2వ వార్డు కౌన్సిలర్ పోలపల్లి లక్ష్మీ ముత్తయ్య 6వ కౌన్సిలర్ ఆలే శ్రీలత చిరంజీవి,18వ వార్డు కౌన్సిలర్ బుడ్డ సురేష్,కంచర్ల గోవర్ధన్ రెడ్డి,పిల్ల బుచ్చయ్య,ఊదరి రంగయ్య,ఎర్ర నరసింహ,బొడ్డు యాదయ్య,పిల్ల శ్రీధర్,ఎర్ర శ్రీకాంత్,తోర్పునూరి నరసింహ మరియు బూత్ అధ్యక్షులు బాతరాజు ప్రవీణ్,ఇటికాల దామోదర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్**



**ఎల్బీనగర్ (తొలి వార్త ) ప్రతినిధి :** ఎల్బీనగర్ చౌరస్తాలోని భారత రాజ్యాంగ నిర్మాత శ్రీ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినారు డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, న్యాయ కోవిదులు, రాజనీతిజ్ఞులు, అంటరానితనం,వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసిన సంఘసంస్కర్త,భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు భారత రాజ్యాంగ నిర్మాతగా, భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత నాయకుడు,ప్రజాస్వామ్య స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన మహానుభావుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని తెలిపారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**మెట్టు రవీందర్ గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు**



**ఎల్బీనగర్ (తొలి వార్త) ప్రతినిధి :** ఎల్బీనగర్ చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు అత్యంత సామాన్య కుటుంబం నుండి దేశానికి రాజ్యాంగం రచించే స్థాయికి ఎదిగిన మహావీరుడు మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఎల్బీనగర్ చౌరస్తాలో నిర్వహించినారు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మెట్టు రవీందర్ గౌడ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగంలోని ప్రతి ఒక్కరికి హక్కులు కల్పించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దే అన్నారు. అణగారిన వర్గాలకు ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు రాజ్యాంగం ద్వారా రాజకీయ అవకాశాలు రిజర్వేషన్లు కల్పించారని తెలిపారు. ఓటు అనే ఆయుధంతో అణచివేసే హక్కు కల్పించారని గుర్తు చేశారు. అత్యంత సామాన్య కుటుంబం నుండి వచ్చి దేశానికి రాజ్యాంగం రచించే స్థాయికి ఎదిగారన్నారు. అంబేద్కర్ కృషి, పట్టుదల దేశంలోని ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలియజేశారు . దేశ ప్రజలకు ఆయన చేసిన సేవ త్యాగం ఎంతో గొప్పదని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో అరవింద్ గౌడ్ మురళి గౌడ్ రాఘవేంద్ర గౌడ్ అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**బిజెపి సీనియర్ నాయకులు లింగాల దశరథ్ గౌడ్**



**ఎల్బీనగర్ (తొలి వార్త ) ప్రతినిధి :** ఎల్బీనగర్ చౌరస్తాలోని భారత రాజ్యాంగ నిర్మాత శ్రీ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు లింగాల దశరథ్ గౌడ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, న్యాయ కోవిదులు, రాజనీతిజ్ఞులు, అంటరానితనం,వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసిన సంఘసంస్కర్త,భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు భారత రాజ్యాంగ నిర్మాతగా, భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత నాయకుడు,ప్రజాస్వామ్య స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన మహానుభావుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు లింగాల దశరథ్ గౌడ్ సిద్ధాంత్ రెడ్డి సందీప్ రెడ్డి రమేష్ రెడ్డి రవీందర్ రెడ్డి బసంత్ శంకర్ రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు కంగారు పడొద్దు

**అధికారులతో సమన్వయం చేసుకుంటూ సహాయం చేయండి**

**బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,ఏప్రిల్ 14,తొలి వార్త ప్రతి నిధి :** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ ఎమర్జెన్సీ మరియు సివిల్ డిఫెన్స్ శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న అగ్నిమాపక శాఖ వారోత్సవాల పోస్టర్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్కరించారు.ఈ సంధర్భంగా బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రజలు అగ్నిమాపక శాఖకు పూర్తి సమాచారం అందించాలని, సమాచార అందించడంలో ప్రజలు కంగారు పడకుండా బాధితులకు సహాయం చేసే విధంగా సహాయ సహకారాలు అందించారు.ఈ కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ శేఖర్ రెడ్డి, ఫైర్ శాఖ సిబ్బంది డి.కరుణాకర్, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంతటి శ్రీనివాస్ గౌడ్**



**ఎల్బీనగర్ (తొలి వార్త) ప్రతినిధి :** డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఎల్బీనగర్ చౌరస్తా వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంతటి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా బడుగు బలహీన వర్గాలకు స్వేచ్ఛ, స్వాతంత్రం అందించిన గొప్ప మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని కొనియాడారు రాజ్యాంగాన్ని రచించి సమానత్వం ,న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను దేశ ప్రజలకు అందించిన మహనీయుడు అంబేద్కర్ అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాయి కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్ అంటే ఏమిటి

## దీన్ని బ్లాక్ చేస్తే భారత్‌కు నష్టమేంటి

ప్రపంచ వాణిజ్యానికి గుండెకాయ వంటి హార్ముజ్ జలసంధి వద్ద ఇప్పుడు యుద్ధ వాతావరణం నెలకొంది. ఇరాన్ నౌకాశ్రయాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దిగ్బంధనాన్ని ప్రకటించడంతో, అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. ప్రపంచవ్యాప్తంగా సరఫరా అయ్యే ముడిచమురులో దాదాపు 20 శాతం ఈ సన్నని జలసంధి గుండానే వెళ్లాలి. ఇప్పుడు అక్కడ నెలకొన్న అనిశ్చితి వల్ల సామాన్యుడి నుంచి పెద్ద పెద్ద పరిశ్రమల వరకు అందరూ ఆందోళన చెందుతున్నారు.పర్షియన్ గల్ఫ్ , గల్ఫ్ ఆఫ్ ఓమన్ మధ్య ఉన్న ఒక సన్నని జలసంధినే 'స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్' అంటారు. ఇది ప్రపంచంలోనే అత్యంత వ్యూహాత్మకమైన సముద్ర మార్గం. ప్రపంచవ్యాప్తంగా సరఫరా అయ్యే ముడిచమురులో ఐదో వంతు (సుమారు 20%) ఈ మార్గం గుండానే రవాణా అవుతుంది. ఓమన్, ఇరాన్ దేశాల మధ్య ఉండే ఈ చిన్న మార్గం మూతపడితే, ప్రపంచ దేశాలకు చమురు సరఫరా నిలిచిపోయి ఆర్థిక వ్యవస్థలు కుప్పకూలే ప్రమాదం ఉంది. అందుకే దీనిని గ్లోబల్ ఎనర్జీ సప్లైకి 'చోక్ పాయింట్' అని పిలుస్తారు.అసలేమిటీ దిగ్బంధనం? అమెరికా ప్లాన్ ఏంటిఇరాన్ తన మొండివైఖరిని వీడాలని, యుద్ధ విరమణ చర్చలకు సహకరించాలని ఒత్తిడి తెచ్చేందుకు అమెరికా ఈ 'బ్లాకేడ్' అస్త్రాన్ని ప్రయోగించింది. అంటే, ఇరాన్ ఓడరేవుల నుంచి ఏ నౌక బయటకు రాకుండా, లోపలికి వెళ్లకుండా అమెరికా నౌకాదళం అడ్డుకుంటుంది. అయితే, ఇది అంత సులభమైన పని కాదు. వేల సంఖ్యలో ప్రయాణించే ట్యాంకర్లను నియంత్రించడానికి అమెరికాకు భారీ స్థాయిలో యుద్ధ నౌకలు, సైనిక వనరులు అవసరమవుతాయి. పైగా అంతర్జాతీయ చట్టాల ప్రకారం, ఆహారం , మానవతా సాయం అందించే నౌకలను అడ్డుకోవడం నేరం. దీనిని అమెరికా ఎలా బ్యాలెన్స్ చేస్తుందనేది ఇప్పుడు పెద్ద ప్రశ్న.ఈ రోజు రాత్రి ఇరాన్ శ్మశానంగా మారుతుంది.. ట్రంప్ సంచలన వ్యాఖ్యలు.. ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఆందోళన..ఈ రోజు రాత్రి ఇరాన్ శ్మశానంగా మారుతుంది.. ట్రంప్ సంచలన వ్యాఖ్యలు.. ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఆందోళన..ఆకాశాన్ని తాకుతున్న చమురు ధరలుఈ ఉద్రిక్తతల ప్రభావం ఇప్పటికే మార్కెట్‌పై కనిపిస్తోంది. యుద్ధానికి ముందు బ్యారెల్ ముడిచమురు ధర 70 డాలర్లు ఉండగా, ఇప్పుడు అది 100 డాలర్లు దాటిపోయింది. అమెరికాలో గ్యాసోలిన్ ధరలు లీటరుకు భారీగా పెరిగాయి. ఆసియా దేశాలు, ముఖ్యంగా భారత్ వంటి చమురు దిగుమతులపై ఆధారపడే దేశాలకు ఇది పెద్ద దెబ్బ. చమురు ధరలు పెరిగితే రవాణా ఖర్చులు పెరిగి, నిత్యావసర వస్తువుల ధరలు ఆటోమేటిక్‌గా ఆకాశాన్ని తాకుతాయి.కేవలం చమురు మాత్రమే కాదు.. ఆహార సంక్షోభం కూడా!హార్మోజ్ జలసంధి కేవలం చమురుకే కాదు, ఎరువులు , ఆహార పదార్థాల సరఫరాకు కూడా అత్యంత ముఖ్యం. ప్రపంచానికి అవసరమైన ఎరువులలో 30 శాతం ఈ మార్గం గుండానే వస్తుంది. ఈ దిగ్బంధనం వల్ల వ్యవసాయం దెబ్బతిని, అంతర్జాతీయంగా ఆహార



కొరత ఏర్పడే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. యూఏఈ, ఖతార్ వంటి దేశాలు తమ ఆహార అవసరాల కోసం విమానాలపై ఆధారపడాల్సి వస్తే, అక్కడ రేట్లు విపరీతంగా పెరిగిపోతాయి.ఇరాన్ ప్రతిఘటన ఎలా ఉంటుంది అమెరికా చర్యలకు ఇరాన్ కూడా దీటుగానే స్పందిస్తోంది. తమను అడ్డుకుంటే చిన్నపాటి వేగవంతమైన దాడి పడవలు , క్షిపణులతో పర్షియన్ గల్ఫ్ ప్రాంతాన్ని అతలాకుతలం చేస్తామని హెచ్చరిస్తోంది. ఒకవేళ ఇరు దేశాల మధ్య ఘర్షణ పెరిగితే, ఈ జలసంధి పూర్తిగా మూతపడే ప్రమాదం ఉంది. అదే జరిగితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలడం ఖాయం.

# హైదరాబాద్ ఎండలు ప్రాణాలు కాపాడుకోవడానికి ఈ జాగ్రత్తలు తప్పనిసరి!



హైదరాబాద్‌ను భానుడు భయపెడుతున్నాడు. నగరంలో ఎండలు మండిపోతుండటంతో వాతావరణ శాఖ ఏప్రిల్ 16 వరకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. నగరం అంతటా ఉష్ణోగ్రతలు సాధారణం కంటే చాలా ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో నీరు, విద్యుత్ వినియోగంపై తీవ్ర ఒత్తిడి పడనుండటంతో నగరవాసులు, బిల్డర్లు అప్రమత్తమవుతున్నారు. ఈ సవాల్‌తో కూడిన వారంలో నిత్యావసర వనరుల కొరత రాకుండా ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి.ముఖ్యంగా ఉప్పల్, గచ్చిబౌలి వంటి ప్రాంతాల్లో ఎండ ప్రభావం అప్పుడే స్పష్టంగా కనిపిస్తోంది. పెద్ద పెద్ద అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌ల నుంచి జలమండలి పోర్టల్ ద్వారా వాటర్ ట్యాంకర్ల బుకింగ్స్ భారీగా పెరిగాయి. నీటి ఎద్దడి రాకుండా ఉండేందుకు రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు అనవసర వినియోగంపై ఆంక్షలు విధిస్తున్నాయి. ప్రతి ఇంటికీ కనీస అవసరాలకు సరిపడా నీరు అందాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయాలు తీసుకుంటున్నారు.హైదరాబాద్ ఎండలు: నీటి పొదుపు ఇలా..సాయంత్రం వేళ నీటి కొరత రాకుండా ఉండాలంటే అద్దెదారులు, యజమానులు నీటిని నిల్వ చేసుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. అటు బిల్డర్లు కూడా మధ్యాహ్నం ఎండ నుంచి కార్మికులను రక్షించేందుకు పని వేళల్లో మార్పులు చేస్తున్నారు. చాలా చోట్ల మధ్యాహ్నం 12 గంటల నుంచి 4 గంటల వరకు పనులను నిలిపివేస్తున్నారు. ఇలాంటి చిన్న చిన్న మార్పులు కార్మికుల ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా, పనులు సురక్షితంగా సాగేలా చేస్తాయి.యంగ్ ఎంట్రప్రెన్యూర్స్ సమ్మిట్: చిన్న స్టార్టప్‌లు కోట్లు ఎలా సంపాదిస్తున్నాయి?యంగ్ ఎంట్రప్రెన్యూర్స్ సమ్మిట్: చిన్న స్టార్టప్‌లు కోట్లు ఎలా సంపాదిస్తున్నాయి?విద్యుత్ వినియోగం.. జాగ్రత్తలు ఇవే!ఎండల ధాటికి ఏసీల వాడకం పెరగడంతో విద్యుత్ డిమాండ్ అమాంతం పెరుగుతోంది. పవర్ గ్రిడ్‌పై భారం పడకుండా ఉండాలంటే ఏసీలను 24 డిగ్రీల వద్ద సెట్ చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే, లోడ్‌ను తట్టుకునేలా వైరింగ్ వ్యవస్థ ఉందో లేదో యజమానులు ఒకసారి చెక్ చేసుకోవాలి. సరైన మెయింటెనెన్స్ ఉంటేనే వేసవిలో తరచూ వచ్చే పవర్ కట్స్ సమస్య నుంచి తప్పించుకోవచ్చు.ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు తగినంత నీరు తాగుతూ ఇంట్లోనే ఉండటం సురక్షితం. ఎప్పటికప్పుడు వాతావరణ అప్‌డేట్స్ గమనిస్తూ, అధికారులు ఇచ్చే ఆరోగ్య సూచనలను పాటించాలి. ఈ ఆరెంజ్ అలర్ట్ సమయంలో నగరవాసుల సహకారం ఎంతో కీలకం. ముందస్తుగా సిద్ధమైతేనే ఉష్ణోగ్రతలు తగ్గే వరకు ఎండల నుంచి ఉపశమనం పొందవచ్చు.

# బెంగళూరులో రూ. 500తో రోజంతా గడపడం సాధ్యమేనా

## ఈ యువతి ఏం చేసిందో చూడండి!

భారతదేశంలో అత్యంత ఖరీదైన నగరాల్లో బెంగళూరు ఒకటి. ఇక్కడ అడుగు పెడితే చాలు.. క్యాబ్ చార్జీల దగ్గర నుంచి హోటల్ బిల్లుల వరకు అన్నీ చుక్కలు చూపిస్తుంటాయి. సామాన్యుడు ఇక్కడ సర్వైవ్ అవ్వడం అంత ఈజీ కాదనేది అందరి మాట. అయితే, పశ్చిమ బెంగాల్‌కు చెందిన ప్రియాంక మొండల్ అనే యువతి ఈ అంచనాలను తిరగరాసింది. కేవలం 500 రూపాయల బడ్జెట్‌తో గార్డెన్ సిటీలో ఒక రోజంతా గడపగలమా? అనే ఆసక్తికరమైన ప్రయోగాన్ని చేసి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.తక్కువతో మొదలై.. మెట్రోతో సాగి..ప్రియాంక తన రోజును చాలా సింపుల్‌గా ప్రారంభించింది. ఉదయం టిఫిన్ కోసం తక్కువ ధరలో దొరికే ఇడ్లీలను ఎంచుకుంది. ఇక రవాణా విషయానికి వస్తే, బెంగళూరులో ఊబర్, ఓలా వంటి క్యాబ్‌లు బుక్ చేస్తే వందల రూపాయలు ఖర్చవుతాయని అందరికీ తెలిసిందే. అందుకే ఆమె తెలివిగా మెట్రో రైలును ఆశ్రయించింది. దీనివల్ల ప్రయాణ ఖర్చులు భారీగా తగ్గాయి. మధ్యలో ఒక చిన్న టీ బ్రేక్ తీసుకుంటూ తన ప్రయాణాన్ని కొనసాగించింది. బెంగళూరులో రూ. 5 వేలకే రూమ్..ఈ ఏరియాలోకి రమ్మని పిలుస్తున్న ఇంటి ఓనర్లు..లంచ్ టైమ్ షాక్!అయితే, మధ్యాహ్నం భోజనం సమయానికి ప్రియాంకకు అసలైన సవాలు ఎదురైంది. బెంగళూరు లోని ఒక హోటల్‌లో మెనూ చూడగానే రేట్లు చూసి ఆమె ఒక్కసారిగా షాక్‌కు గురైంది. సామాన్యమైన భోజనం కూడా చాలా కాస్ట్లీగా అనిపించింది. అయినప్పటికీ, వెనక్కి తగ్గకుండా తన బడ్జెట్ పరిమితిని దృష్టిలో పెట్టుకుని, కేవలం 120 రూపాయలలోనే తన లంచ్ పూర్తి చేసింది. పక్కా ప్లానింగ్ ఉంటే ఏదైనా సాధ్యమేనని ఆమె నిరూపించింది.మిగిలిన డబ్బుతో సేఫ్..సాయంత్రం వేళ ఆకలి వేసినప్పుడు భారీ రెస్టారెంట్లకు వెళ్లకుండా, ఒక వడపావ్ , టీతో సరిపెట్టుకుంది. అప్పటికే తన బడ్జెట్ దాదాపు అయిపోవచ్చని గ్రహించిన ప్రియాంక, వెంటనే ఇంటికి తిరుగు ప్రయాణమైంది. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటం టే, 500 రూపాయల బడ్జెట్ పెట్టుకుంటే, రోజు చివరలో ఆమె చేతిలో ఇంకా 200 రూపాయలు మిగిలాయి. అంటే కేవలం 300 రూపాయలతోనే ఆమె తన రోజును విజయవంతంగా ముగించింది .సోషల్ మీడియా స్పందన ప్రియా ఒక షేర్ చేసిన ఈ వీడియోపై నెటిజన్లు రకరకాలుగా




స్పందిస్తున్నారు. "ఇందిరా క్యాంటీన్లకు వెళ్తే కేవలం 30 రూపాయలకే భోజనం దొరుకుతుంది, ఇంకా తక్కువలో పూర్తి చేయొచ్చు" అని కొందరు సలహాలు ఇస్తుంటే, "మేము కూడా ఇలాంటి బడ్జెట్ ప్లానింగ్ పాటిస్తాం" అని మరికొందరు కామెంట్ చేస్తున్నారు. యాపిల్ కంపెనీలో ఉద్యోగం.. లక్షల్లో జీతం.. కానీ ఈ టెక్కీ ఆటో ఎందుకు నడుపుతున్నాడో తెలుసా యాపిల్ కంపెనీలో ఉద్యోగం.. లక్షల్లో జీతం.. కానీ ఈ టెక్కీ ఆటో ఎందుకు నడుపుతున్నాడో తెలుసామొత్తానికి, ఎంత ఖరీదైన నగరమైనా సరే, అనవసర ఖర్చులకు పోకుండా ప్లాన్ చేసుకుంటే తక్కువతో బతకడం సాధ్యమేనని ప్రియాంక స్టోరీ నిరూపిస్తోంది. బెంగళూరు లాంటి నగరాల్లో జీవన ప్రమాణాలు పెరగడం వల్ల ఖర్చులు ఆకాశాన్ని తాకుతున్న మాట నిజమే. అయితే, విలాసాల కంటే అవసరాలకు ప్రాధాన్యత ఇస్తూ.. క్యాబ్‌లకు బదులు మెట్రో, స్టార్ హోటళ్లకు బదులు స్థానిక టిఫిన్ సెంటర్లను ఎంచుకుంటే ఖచ్చితంగా డబ్బు ఆదా చేయవచ్చు. ఈ వీడియో చూసిన నెటిజన్లు కూడా "ఖర్చు అనేది మనం ఉండే నగరం మీద మాత్రమే కాదు, మనం చేసే ఖర్చు చేసే పద్ధతి మీద కూడా ఆధారపడి ఉంటుంది" అని అభిప్రాయపడుతున్నారు

# హైదరాబాద్‌లో డ్రైవర్ లేని పాడ్ టాక్సీలు! ఆ ఏరియా వాళ్లకు పండగే!



## హైదరాబాద్ అంటేనే ఐటీ హబ్

హైటెక్ సిటీ, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఏరియాల్లో ఉదయం, సాయంత్రం ఆఫీసు వేళల్లో ట్రాఫిక్ ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. మెట్రో స్టేషన్ వరకు బానే చేరుకుంటున్నాం కానీ, అక్కడ దిగాక ఆఫీసుకి వెళ్లడానికి సరైన రవాణా సౌకర్యం లేక చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. ఈ 'లాస్ట్ మైల్ కనెక్టివిటీ' సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ ఒక అద్భుతమైన ప్లాన్ తో ముందుకు వచ్చింది. అదే 'పర్సనల్ రాపిడ్ ట్రాన్సిట్' లేదా మనం వాడుక భాషలో చెప్పుకునే 'పాడ్ టాక్సీలు'.ఏమిటీ పాడ్ టాక్సీ ప్రాజెక్ట్‌పాడ్ టాక్సీలు అంటే డ్రైవర్ అవసరం లేని చిన్నపాటి ఎలక్ట్రిక్ వాహనాలు. ఇవి ప్రత్యేకంగా నిర్మించిన ట్రాక్‌లపై (ఎలివేటెడ్ కారిడార్స్) నడుస్తాయి. ఇవి చూడటానికి చిన్న కార్లలా ఉండి, ఒకేసారి నలుగురు నుంచి ఆరుగురు ప్రయాణించడానికి వీలుగా ఉంటాయి. మీరు మెట్రో స్టేషన్ దిగిన వెంటనే ఈ పాడ్ టాక్సీ ఎక్కి నేరుగా మీ ఆఫీసు వద్దకో లేదా నిర్దేశించిన పాయింట్ వద్దకో చేరుకోవచ్చు. రియల్ ఎస్టేట్‌లో మారిన లెక్కలు! బెంగళూరు, హైదరాబాద్‌లో ట్రెండ్ ఎలా ఉందంటే..ఏ ఏ ప్రాంతాలను కలుపుతుందిప్రస్తుత ప్లాన్ ప్రకారం, హైదరాబాద్‌లోని అత్యంత రద్దీగా ఉండే ప్రాంతాలను ఈ నెట్‌వర్క్ అనుసంధానిస్తుంది. ముఖ్యంగా..హైటెక్ సిటీ , రాయదుర్గం మెట్రో స్టేషన్లు. నాలెడ్జ్ సిటీ , ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్. తెలంగాణ రాష్ట్ర సచివాలయం పరిసరాలు. రాయదుర్గం నుంచి కూకట్‌పల్లి కారిడార్.ఈ ప్రాంతాలన్నీ ఐటీ కంపెనీలు, పెద్ద పెద్ద వ్యాపార సముదాయాలతో నిండి ఉంటాయి. ఇక్కడ ఫుట్‌ఫాల్ (జనాల తాకిడి) చాలా ఎక్కువ. కాబట్టి, ఈ ప్రాంతాల్లో పాడ్ టాక్సీలు అందుబాటులోకి వస్తే సామాన్యులకు, ఉద్యోగులకు ప్రయాణం చాలా సులువు అవుతుంది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ జోరు! అలాంటి ఇళ్లకే ఫుల్ డిమాండ్!ప్రాజెక్ట్ ప్రస్తుత పరిస్థితి ఏమిటిఈ భారీ ప్రాజెక్ట్ కోసం ఇప్పటికే ముగ్గురు కన్సల్టెంట్స్ (రాజూూా ాాంంశీఎఖ్‌వం, బిడ్లు దాఖలు చేశారు. వీరు క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి, ప్రాజెక్ట్ ఎంత వరకు లాభదాయకం? ఎక్కడెక్కడ ట్రాకులు నిర్మించాలి? సాంకేతికత ఎలా ఉండాలి? అనే అంశాలపై నివేదిక ఇస్తారు. ఈ ప్రాజెక్టును పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ పద్ధతిలో చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. అంటే ప్రభుత్వం , ప్రైవేట్ సంస్థలు కలిసి దీనిని నిర్మించి, నిర్వహిస్తాయి.ప్రయాణికులకు కలిగే ప్రయోజనాలుసాధారణ బస్సులు లేదా ఆటోల కోసం వేచి చూడాల్సిన అవసరం లేకుండా, ఈ పాడ్ టాక్సీలు నిరంతరం అందుబాటులో ఉంటాయి. ఇది ఎలక్ట్రిక్ వాహనం కావడం వల్ల కాలుష్యం ఉండదు. పైగా, గాలిలో ప్రత్యేక ట్రాక్‌లపై వెళ్తాయి కాబట్టి కింద రోడ్డుపై ఉండే ట్రాఫిక్ జామ్‌లతో అస్సలు సంబంధం ఉండదు. ముంబై వంటి నగరాల్లో కూడా ఇలాంటి ప్రాజెక్టుల గురించి చర్చ జరుగుతోంది, కానీ హైదరాబాద్ నగరం ఈ విషయంలో ఒక అడుగు ముందే ఉంది. త్వరలోనే ఈ కల సాకారమైతే, భాగ్యనగరం ప్రపంచ స్థాయి నగరాల జాబితాలో మరో మెట్టు ఎక్కుతుంది.

# భారత్‌లోకి భారీగా పెట్టుబడులు

## ' డిక్లరేషన్'కు 88 దేశాల సంతకాలు అశ్వినీ వైష్ణవ్

## దిల్లీ వేదికగా జరిగిన 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'లో

## దిల్లీ డిక్లరేషన్‌కు ఏకగ్రీవ ఆమోదం



కృత్రిమ మేధ భవిష్యత్తుపై అంతర్జాతీయ స్థాయిలో ఏకాభిప్రాయం కుదిరింది. భారత్ నేతృత్వంలో జరిగిన 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'లో రూపొందించిన 'దిల్లీ డిక్లరేషన్' కు ప్రపంచ అగ్రరాజ్యాలైన అమెరికా, బ్రిటన్, చైనా, ఫ్రాన్స్, రష్యాతో సహా మొత్తం 88 దేశాలు, అంతర్జాతీయ సంస్థలు తమ మద్దతును తెలిపినట్లు కేంద్ర సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఏఐ లక్ష్యాల సహకారంలో ఇదొక మైలురాయిగా పేర్కొన్నారు. ఫిబ్రవరి 16 నుంచి 20 వరకు దిల్లీలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా ఆయన మీడియాకు ప్రకటన విడుదల చేశారు.ప్రధాని మోదీ ప్రతిపాదించిన "హ్యూమన్-సెంట్రిక్ ఏఐ" విజన్‌ను ప్రపంచ దేశాలు స్వీకరించాయని కేంద్ర మంత్రి వివరించారు. ఏఐ సాంకేతికత ప్రయోజనాలు కేవలం కొద్ది దేశాలకు లేదా సంస్థలకు మాత్రమే పరిమితం కాకుండా, ప్రపంచవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలకు అందేలా చేయాలని అన్ని దేశాలు అంగీకరించాయని ఆయన తెలిపారు. భారతీయ సంస్కృతిలో మూల సూత్రమైన 'సర్వజన హితాయ, సర్వజన సుఖాయ' అనే మంత్రాన్ని ఏఐ టెక్నాలజీ అమలులో అంతర్జాతీయ సూత్రంగా ఈ సదస్సు గుర్తించించినట్లు చెప్పారు. అమెరికా, చైనా, బ్రిటన్, రష్యా, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, కెనడా, జపాన్, ఇటలీ, ఇజ్రాయెల్, జర్మనీ, సింగపూర్, దక్షిణ కొరియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఉక్రెయిన్, యూరోపియన్ యూనియన్, వంటి దేశాలు ఈ డిక్లరేషన్‌పై సంతకాలు చేశాయి. పొరుగు దేశాలైన నేపాల్, శ్రీలంక, భూటాన్ కూడా ఇందులో భాగస్వాములయ్యాయి."దిల్లీలో జరిగిన 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026' అంతర్జాతీయ సహకారంలో ఒక మైలురాయిని అధిగమించింది. 'దిల్లీ డిక్లరేషన్ ఆన్ ఏఐ ఇంపాక్ట్' ఏకగ్రీవ ఆమోదంతో ముగిసింది. ఆర్థిక వృద్ధి, సామాజిక శ్రేయస్సు కోసం ఏఐని వినియోగించుకోవడంలో అంతర్జాతీయ స్థాయిలో ఏకాభిప్రాయం కుదిరింది. మొత్తం 88 దేశాలు, అంతర్జాతీయ సంస్థలు ఈ డిక్లరేషన్‌ను ఆమోదించాయి."- కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ప్రపంచ దేశాలన్నీ ఏకగ్రీవంగా భారత్ పక్షాన నిలవడం గర్వకారణంగా ఉందని మంత్రి తెలిపారు. ఏఐ వనరులను కేవలం కొన్ని ధనిక దేశాలు లేదా కొన్ని కార్పొరేట్ సంస్థలకే పరిమితం చేయకుండా, వాటిని ప్రజాస్వామ్యబద్ధం చేయాలని తాము కోరినట్లు చెప్పారు. ఈ సాంకేతికత ఫలాలు సమాజంలోని ప్రతి వర్గానికి, ప్రపంచంలోని ప్రతి మూలకు చేరాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ దార్శనికతను ప్రపంచం ఇప్పుడు అధికారికంగా ఆమోదించిందన్నారు.గ్లోబల్ సౌత్ నుంచి తొలి అడుగుఏఐ సాంకేతికతపై సాధారణంగా అభివృద్ధి చెందిన పాశ్చాత్య దేశాల్లోనే చర్చలు జరుగుతుంటాయి. అయితే, గ్లోబల్ సౌత్ నుంచి ఇటువంటి భారీ ఏఐ సదస్సును నిర్వహించిన ఘనత భారత్‌కు దక్కింది. అభివృద్ధి చెందుతున్న దేశాల అవసరాలను, అక్కడ ఎదురయ్యే సవాళ్లను దృష్టిలో ఉంచుకుని ఏఐ పాలన, భద్రత వంటి అంశాలపై దిల్లీ వేదికగా విస్తృతమైన చర్చలు జరిగాయి. ఈ సదస్సు కేవలం ఆయా దేశాల ప్రభుత్వాలే కాకుండా, ప్రపంచ ప్రసిద్ధ టెక్నాలజీ కంపెనీల నిపుణులు, ఇన్నోవేటర్లు, సివిల్ సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు. భారతదేశం నుంచి స్టార్టప్ వ్యవస్థాపకులు తమ ఆవిష్కరణలను ప్రదర్శించి, భారతీయ మేధాశక్తిని ప్రపంచానికి పరిచయం చేశారు.ఏఐ సదస్సులో ప్రధానంగా చర్చించిన అంశాలు ఇవే!ఏఐ వల్ల తలెత్తే ముప్పులను ఎలా అరికట్టాలి? డీప్ ఫేక్స్ వంటి సమస్యలను ఎలా ఎదుర్కోవాలనే అంశంపై సభ్య దేశాలు ఒక అవగాహనకు వచ్చాయి.విద్య, ఆరోగ్యం, వ్యవసాయం వంటి రంగాల్లో ఏఐని సామాన్యుడికి ఉపయోగపడేలా ఎలా మార్చాలి అనే అంశంపై దృష్టి సారించారు.ఏఐ రాకతో ఉపాధి కోల్పోయే ప్రమాదం లేకుండా, ప్రజలకు అవసరమైన నైపుణ్య శిక్షణ ఎలా అందించాలి అనే దానిపై రోడ్ మ్యాప్ సిద్ధం చేశారు.ఏఐ అల్గారిథమ్స్ పారదర్శకంగా ఉండాలని, ఎటువంటి వివక్షకు తావు ఇవ్వకూడదని డిక్లరేషన్‌లో స్పష్టం .

# ఈపీఎఫ్ఓ ఖాతాదారులకు గుడ్‌న్యూస్

## ఇక డబ్బులు విత్ డ్రా త్వరలోనే కొత్త యాప్

## ఈపీఎఫ్ఓ కీలక నిర్ణయం

## యుపీఐ ద్వారా నేరుగా బ్యాంక్ ఖాతాల్లోకి డబ్బులు

## క్లెయిమ్ దరఖాస్తుల బెడద ఇక ఉండదు

## కొత్త మొబైల్ యాప్ ట్రయల్స్ షురూ

## ఏప్రిల్ నుంచి అందుబాటులోకి




దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది ఉద్యోగులకు ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ) శుభవార్త చెప్పింది. అత్యవసర సమయాల్లో పీఎఫ్ డబ్బులు తీసుకోవడానికి రోజుల తరబడి ఎదురుచూసే పని లేకుండా, ఇకపై క్షణాల్లోనే డబ్బును విత్‌డ్రా చేసుకునే సౌకర్యాన్ని అందుబాటులోకి తేనుంది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి కొత్తగా రూపొందించిన మొబైల్ యాప్ ద్వారా, 'యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్ఫేస్' సాయంతో పీఎఫ్ సభ్యులు తమ డబ్బును నేరుగా బ్యాంక్ ఖాతాల్లోకి బదిలీ చేసుకోవచ్చు.సరికొత్త యాప్, అద్భుతమైన ఫీచర్లుప్రస్తుతం పీఎఫ్ సేవలు ఉమాంగ్ యాప్ లేదా యూఏఎన్ పోర్టల్ ద్వారా అందుతున్నాయి. కానీ రాబోయే కొత్త యాప్ పూర్తిగా దీనికోసమే ప్రత్యేకంగా ఉంటుంది. ఈ యాప్‌లో సభ్యులు తమ ఖాతాలో ఎంత బ్యాలెన్స్ ఉందో చూసుకోవచ్చు. అందులో ఎంత మొత్తం విత్‌డ్రా చేసుకోవడానికి అర్హత ఉందో స్పష్టంగా కనిపిస్తుంది. బ్యాంక్ ఖాతాకు లింక్ అయిన యూపీఐ పిన్ ఉపయోగించి, సురక్షితంగా ఆ డబ్బును ట్రాన్స్‌ఫర్ చేసుకోవచ్చు. పాస్‌బుక్ బ్యాలెన్స్ చెక్ చేసుకోవడం, ఇతర సేవలు కూడా ఇందులో మరింత సులభంగా ఉంటాయి. పాత పద్ధతిలో క్లెయిమ్ ఫారం నింపి, అప్లై చేసే తిప్పలు తప్పుతాయి.ట్రయల్స్ మొదలయ్యాయిఈ కొత్త విధానం ఎలా పనిచేస్తుందో పరీక్షించడానికి ఈపీఎఫ్ఓ ఇప్పటికే రంగంలోకి దిగింది. సుమారు 100 డమ్మీ ఖాతాలతో ప్రస్తుతం ట్రయల్స్ నిర్వహిస్తున్నారు. ఇందులో ఏవైనా సాంకేతిక లోపాలు ఉంటే సరిచేస్తున్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఏప్రిల్‌లో ఈ యాప్‌ను ఘనంగా ప్రారంభించేందుకు కేంద్ర కార్మిక శాఖ సన్నాహాలు చేస్తోంది.ఎంత డబ్బు తీసుకోవచ్చు అయితే పీఎఫ్ ఖాతాలోని మొత్తం డబ్బును యూపీఐ ద్వారా తీసుకునే వీలుండదు. ఖాతాలోని కొంత మొత్తాన్ని ఫ్రీజ్ చేస్తారు. అంటే అది భవిష్యత్తు అవసరాల కోసం ఉంటుంది. మిగిలిన పెద్ద మొత్తాన్ని మాత్రం సభ్యులు తమ అవసరాలకు అనుగుణంగా యూపీఐ ద్వారా వాడుకోవచ్చు. అనారోగ్యం, చదువు, పెళ్లిళ్లు, ఇళ్లు కట్టుకోవడం వంటి అత్యవసరాలకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది.ప్రస్తుత సమస్యలుఇప్పుడున్న విధానంలో పీఎఫ్ డబ్బులు రావాలంటే క్లెయిమ్ అప్లై చేయాలి. అది ప్రాసెస్ అయ్యి డబ్బులు రావడానికి సమయం పడుతుంది. ఏటా సుమారు 5 కోట్ల క్లెయిమ్స్ వస్తున్నాయి. వీటిని పరిష్కరించడం ఈపీఎఫ్ఓకు పెద్ద భారం. ఈ టైమ్ టేకింగ్ ప్రాసెస్‌ను తగ్గించడానికే కొత్త యాప్‌ను తెస్తున్నారు. దీనివల్ల సభ్యులకు సమయం ఆదా అవుతుంది, అధికారులకు పని భారం తగ్గుతుంది.ఆటో సెటిల్మెంట్ మోడ్ఇప్పటికే ఈపీఎఫ్ఓ ఆటో సెటిల్మెంట్ మోడ్ ద్వారా సేవలను వేగవంతం చేసింది. దీని ద్వారా మాన్యువల్ ప్రమేయం లేకుండానే కంప్యూటర్ ద్వారా 3 రోజుల్లో క్లెయిమ్స్ పరిష్కారం అవుతున్నాయి. గతంలో దీని పరిమితి రూ.1 లక్షగా ఉండేది. ఇప్పుడు దాన్ని రూ.5 లక్షలకు పెంచారు. కోవిడ్ సమయంలో ప్రవేశపెట్టిన ఈ విధానం ఇప్పుడు ఎంతో మందికి ఆసరాగా నిలుస్తోంది.బ్యాంకులతో పోటీగా ఈపీఎఫ్ఓకు బ్యాంకింగ్ లైసెన్స్ లేదు కాబట్టి నేరుగా ఏటీఎంలా డబ్బులు ఇవ్వలేదు. కానీ ప్రభుత్వం మాత్రం ఈపీఎఫ్ఓ సేవలను బ్యాంకుల స్థాయికి తీసుకురావాలని భావిస్తోంది. అందులో భాగంగానే ఈ యూపీఐ ఆధారిత విత్‌డ్రాయల్ సౌకర్యాన్ని తీసుకొస్తోంది. దేశంలోని దాదాపు 8 కోట్ల మంది పీఎఫ్ సభ్యులకు ఇది నిజంగానే ఒక శుభవార్త అని చెప్పవచ్చని సంబంధిత వర్గాలు.

తొలివార్త
బుధవారం 15 - 04 - 2026



## ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ 'డ్రాగన్'పై పెరుగుతున్న హైప్

పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాల మధ్య తెరకెక్కుతున్న డ్రాగన్ సినిమా రోజురోజుకు వార్తల్లో నిలుస్తోంది. జూనియర్ ఎన్టీఆర్ , ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రూపొందుతున్న ఈ చిత్రం ఇప్పటికే సినీ వర్గాల్లో భారీ క్రేజ్‌ను సంపాదించింది. 'ఆర్ఆర్ఆర్', 'దేవర' వంటి వరుస విజయాల తర్వాత ఎన్టీఆర్ నటిస్తున్న సినిమా కావడం, 'కేజీఎఫ్', 'సలార్' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలను తెరకెక్కించిన ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహించడం ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలను మరింత పెంచుతోంది. అయితే, గత కొన్ని రోజులుగా ఈ సినిమాకు సంబంధించి షూటింగ్, నటీనటుల ఎంపికపై సోషల్ మీడియాలో అనేక రూమర్స్ వినిపిస్తున్నాయి. ఈ సినిమాలో హీరోతో సమానంగా పవర్‌ఫుల్ విలన్ పాత్ర ఉంటుందని ఇప్పటికే టాక్. తొలుత మలయాళ స్టార్ టోవినో థామస్ ను నెగటివ్ రోల్ కోసం సంప్రదించినట్లు వార్తలు వచ్చాయి. కానీ డేట్స్ సమస్యల కారణంగా ఆయన ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నట్లు సమాచారం. ఇప్పుడు ఈ కీలక పాత్ర కోసం బాలీవుడ్ స్టార్ షాహిద్ కపూర్ పేరు ప్రధానంగా వినిపిస్తోంది. ఎన్టీఆర్‌కు ధీటుగా నిలిచే విలన్‌గా ఆయనను ఎంపిక చేయాలని మేకర్స్ భావిస్తున్నారని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే చర్చలు జరిగాయని, త్వరలో అధికారిక ప్రకటన వచ్చే అవకాశముందని టాక్ నడుస్తోంది. ఇక షూటింగ్ ఆగిపోయిందంటూ వచ్చిన వార్తలను చిత్ర బృందం ఖండించింది. ఎన్టీఆర్ లుక్ విషయంలో డైరెక్టర్‌తో విభేదాలు వచ్చాయని ప్రచారం జరిగినా, అందులో ఏమాత్రం నిజం లేదని స్పష్టం చేసింది. ప్రశాంత్ నీల్ తన సినిమాల్లో భారీ యాక్షన్ సన్నివేశాల కోసం ప్రతి షెడ్యూల్ మధ్య గ్యాప్ తీసుకోవడం సాధారణమేనని, ప్రస్తుతం షూటింగ్ ఎటువంటి ఆటంకం లేకుండా కొనసాగుతోందని తెలిపింది. ఈ సినిమాలో ఎన్టీఆర్ ఇప్పటివరకు చూడని రగ్గడ్, ఊర మాస్ లుక్‌లో కనిపించనున్నారని సమాచారం. ఇప్పటికే లీక్ అయిన కొన్ని ఫొటోలు అభిమానుల్లో ఆసక్తిని మరింత పెంచాయి. మే 20న ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా ఫస్ట్ లుక్ లేదా టైటిల్ టీజర్ విడుదల చేసే అవకాశముందని తెలుస్తోంది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా రుక్మిణి వసంత్ నటిస్తుండగా, బాలీవుడ్ సీనియర్ నటుడు అనిల్ కపూర్ కీలక పాత్రలో కనిపించనున్నారు. సంగీతాన్ని రవి బస్రూర్ అందిస్తున్నారు. ఈ సినిమా 2026 చివరిలో లేదా 2027 ప్రారంభంలో ప్రపంచవ్యాప్తంగా విడుదలయ్యే అవకాశం ఉంది.

## కాశీ అనుభవాలపై నటుడు ఆర్య సంచలన వ్యాఖ్యలు

### సాధువుల వేషంలో క్రిమినల్స్ ఉన్నారంటూ కామెంట్



తమిళ్‌తో పాటు తెలుగులోనూ హీరోగా, విలన్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్న నటుడు ఆర్య తాజాగా చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీశాయి. త్వరలో విడుదల కానున్న తన కొత్త చిత్రం 'మిస్టర్ ఎక్స్' ప్రమోషన్స్‌లో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా ప్రారంభమయ్యాయి. తన కెరీర్ ప్రారంభంలో చేసిన నేనే దేవుడ్ని సినిమా షూటింగ్ సందర్భంగా ఎదురైన అనుభవాలను ఆర్య గుర్తు చేసుకున్నారు. ఈ సినిమా కోసం వారణాసి (కాశీ)లో కొంతకాలం షూటింగ్ జరిపామని, అక్కడ నిజమైన సాధువులతో పాటు నకిలీ వ్యక్తులు కూడా ఉన్నారని తెలిపారు. ఆర్య మాట్లాడుతూ.. కాశీలో ఉన్న సాధువుల్లో చాలా మంది నిజాయితీ గలవాళ్లే. కానీ కొంతమంది మాత్రం సాధువుల వేషంలో క్రిమినల్స్‌గా ఉంటారు. వాళ్లకు ఎలాంటి గుర్తింపు పత్రాలు ఉండవు. పేరు అడిగినా 'స్వామి' అని మాత్రమే చెబుతారు. కొంతకాలం అక్కడ దాక్కొని తర్వాత వెళ్లిపోతారు" అని చెప్పారు అంతేకాకుండా కుంభమేళా సందర్భంగా కూడా ఇలాంటి సంఘటనలు జరిగే అవకాశముందని ఆర్య వెల్లడించారు. "మేము కుంభమేళా షూటింగ్‌కు వెళ్లినప్పుడు పోలీసులు ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కొంతమంది సాధువుల వేషంలో ఆయుధాలు కూడా కలిగి ఉంటారని చెప్పారు అని ఆయన పేర్కొన్నారు. ఆర్య చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కొంతమంది ఆయన మాటలకు మద్దతు తెలుపుతూ, వాస్తవ పరిస్థితులను వెల్లడించారని అంటుండగా... మరికొందరు మాత్రం ఇలాంటి వ్యాఖ్యలు మతపరమైన భావోద్వేగాలను దెబ్బతీసేలా ఉన్నాయని విమర్శిస్తున్నారు.ఏదేమైనా, ఒక ప్రముఖ నటుడు ఇలాంటి విషయాలపై బహిరంగంగా మాట్లాడడం చర్చనీయాంశంగా మారింది. ఇది నిజంగా పరిస్థితులని ఉద్దేశించి చెప్పడమా ? లేక అతిశయోక్తి వ్యాఖ్యలా? అనే దానిపై ప్రస్తుతం నెటిజన్ల మధ్య తీవ్ర చర్చ కొనసాగుతోంది.



## ఎస్క్వైర్ ఇండియా కవర్ పేజ్‌పై రామ్ చరణ్ మెరుపులు.. గ్లోబల్ స్థాయిలో అరుదైన గుర్తింపు!

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ మరోసారి అంతర్జాతీయ వేదికపై తన ముద్ర వేసుకున్నారు. ప్రముఖ అంతర్జాతీయ మ్యాగజైన్ ఎస్క్వైర్ ఇండియా ఏప్రిల్ ఎడిషన్ కవర్ పేజీపై ఆయన దర్శనమిచ్చారు. దుబాయ్‌లో ప్రత్యేకంగా నిర్వహించిన ఈ ఫోటోషూట్‌లో రామ్ చరణ్ స్టైలిష్ లుక్ అభిమానులను ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇప్పటికే గ్లోబల్ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న చరణ్... ఈ కవర్ ఫీచర్‌తో మరో మైలురాయిని అందుకున్నారు. గతంలో జూనియర్ ఎన్టీఆర్ కూడా ఇదే మ్యాగజైన్ కవర్‌పై కనిపించగా, ఇప్పుడు ఆ ఘనత సాధించిన రెండో తెలుగు హీరోగా రామ్ చరణ్ నిలిచారు. దీంతో మెగా అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఫోటోషూట్‌లో చరణ్ స్టైలింగ్, ప్రెజెన్స్ అంతర్జాతీయ ప్రమాణాలకు ఏమాత్రం తీసిపోకుండా ఉండటంతో, ఆయన గ్లోబల్ అప్పీల్ మరింత బలపడిందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అభిమానులు ఆయన పూర్తి ఇంటర్వ్యూకోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక సినిమాల విషయానికి వస్తే, రామ్ చరణ్ ప్రస్తుతం దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న 'పెద్ది' చిత్రంతో బిజీగా ఉన్నారు. ఈ సినిమా షూటింగ్ దాదాపు పూర్తయ్యింది. ఒక పాట మినహా మిగిలిన భాగాలన్నీ కంప్లీట్ కాగా, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు యూట్యూబ్‌లో భారీ వ్యూస్ సాధించి మంచి రెస్పాన్స్ తెచ్చుకున్నాయి. బుచ్చిబాబు స్టైల్ ఎమోషన్స్, చరణ్ మేకోవర్ కలిసి ఈ సినిమాపై అంచనాలను మరింత పెంచాయి. ఒకవైపు అంతర్జాతీయ మ్యాగజైన్ కవర్‌పై మెరుస్తూ, మరోవైపు క్రేజీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్న రామ్ చరణ్... ఈ ఏప్రిల్‌లో అభిమానులకు డబుల్ ట్రీట్ అందిస్తున్నాడని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

## గోపీచంద్ 'భరతవర్ష' గ్లింప్స్ విడుదల..

### యోధుడిగా అదిరిపోయే లుక్, దేశభక్తి కథపై అంచనాలు పీక్స్!

యాక్షన్ హీరో గోపీచంద్ మరో భారీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. వరుస ఫ్లాప్స్ తర్వాత సాలిడ్ హిట్ కోసం ఎదురుచూస్తున్న ఆయన ఈసారి పూర్తిగా భిన్నమైన కథతో 'భరతవర్ష' అనే పవర్‌ఫుల్ టైటిల్‌తో కొత్త సినిమాను ప్రకటించారు. టైటిల్ గ్లింప్స్ విడుదలయ్యాక సినిమా పై ఒక్కసారిగా భారీ అంచనాలు ఏర్పడ్డాయి. తాజాగా విడుదలైన గ్లింప్స్ వీడియోలో గోపీచంద్ యోధుడిగా కనిపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. శత్రువులను ధైర్యంగా ఎదుర్కొంటూ యుద్ధరంగంలో విరుచుకుపడే సన్నివేశాలు గూస్‌బంప్స్ తెప్పించేలా ఉన్నాయి. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్, యాక్షన్ ఎలిమెంట్స్ అన్నీ కలిసి సినిమా గ్రాండ్‌గా ఉండబోతుందనే సంకేతాలు ఇస్తున్నాయి. 'భరతవర్ష' అనే టైటిల్‌కు కూడా ప్రత్యేకమైన అర్థం ఉంది. పురాణాల ప్రకారం భరతవర్షం అంటే హిమాలయాల నుంచి సముద్రం వరకు విస్తరించిన అఖండ భారతదేశాన్ని సూచిస్తుంది. చక్రవర్తి భరతుడి పేరుమీదుగా ఈ పేరు వచ్చినట్లు చరిత్ర చెబుతుంది. ఈ నేపథ్యంలో సినిమా దేశభక్తి, చరిత్ర, మైథాలజీ అంశాలను మేళవించి రూపొందుతున్నట్లు తెలుస్తోంది. ఇండిపెండెన్స్‌కు ముందు జరిగే పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం తెరకెక్కుతున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. కథలో మైథాలజీ టచ్ కూడా ఉండే అవకాశం ఉందని సమాచారం. ఈ కలయికతో సినిమా మరింత ఆసక్తికరంగా మారనుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ చిత్రంలో గోపీచంద్ సరసన రీతూ వర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. ఆమె పాత్ర కూడా కథలో కీలకంగా ఉండబోతుందట. టెక్నికల్‌గా హై స్టాండర్డ్స్‌తో ఈ సినిమాను రూపొందిస్తున్నారని, మేకర్స్ ఎక్కడా రాజీ పడటం లేదని తెలుస్తోంది. గోపీచంద్ కెరీర్‌లో ఇది ఒక టర్నింగ్ పాయింట్ మూవీ అవుతుందా అనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. ఇప్పటివరకు వచ్చిన గ్లింప్స్, టైటిల్ ప్రభావం చూస్తే 'భరతవర్ష'తో ఆయన బలమైన కంబ్యాక్ ఇవ్వడం ఖాయం అన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సినిమా విడుదల తేదీపై త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.





## ఎన్నాళ్లీ సింగిల్ బతుకు? క్లారిటీ ఇచ్చిన రామ్

తెలుగు హీరోల్లో బ్యాచిలర్స్ అనుకున్న వాళ్లకు కూడా ఒక్కొక్కళ్లకు పెళ్లిళ్లు అయిపోతున్నాయి. ప్రస్తుతం చూసుకుంటే ప్రభాస్, రామ్, సాయిధరమ్ తేజ్ లాంటి కొందరు మాత్రమే ఇంకా సింగిల్‌గా ఉన్నారు. వీళ్లలో ప్రభాస్ చేసుకుంటాడా అంటే సందేహమే. సాయిధరమ్ తేజ్ మాత్రం ఈ ఏడాదో వచ్చే ఏడాదో శుభవార్త చెప్పేలా ఉన్నాడు. రామ్ మాత్రం ఇప్పుడు తన సింగిల్ స్టేటస్, పెళ్లి వాటిపై పరోక్షంగా క్లారిటీ ఇచ్చేశాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ విషయమై స్పందించాడు. 'చిన్నప్పటి నుంచి నేను ఒంటరిగా ఉండటం అలవాటుపడ్డా. ఖాళీ టైంని ఒక్కడినే ఆస్వాదిస్తుంటా. స్నేహితులు, మిగతా వాళ్లతో గడపటం ఇష్టమే ?కానీ నాకోసం నేను టైమ్ కేటాయించుకోవడంలో ఆనందముంది. ఆ ఏకాంతం నాకు ఎంతో రిలాక్స్‌గా అనిపిస్తుంది. ఎవరైనా నా జీవితంలోకి వస్తే వాళ్లతో సమయం గడిపేందుకు సిద్ధమే. రాకపోయినా ఒంటరిగా సంతోషంగా ఉంటాను. ఇదేదో కావాలని తీసుకున్న నిర్ణయమైతే కాదు' అని రామ్ చెప్పుకొచ్చాడు. రామ్ మాటల బట్టి చూస్తుంటే జీవితాంతం సింగిల్‌గానే ఉండిపోతాడేమో అనిపిస్తుంది. ఇతడి గత సినిమా 'ఆంధ్ర కింగ్ తాలుకా' టైంలో హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సేతో డేటింగ్ రూమర్స్ వచ్చాయి. ఇప్పుడు రామ్ మాటల బట్టి చూస్తుంటే అవన్నీ ప్రమోషన్స్ కోసం సృష్టించినట్లే అనిపిస్తున్నాయి. ఇకపోతే ఇండస్ట్రీలో వందలాది మందితో పనిచేయడం గురించి మాట్లాడుతూ.. అది తప్పదని చెబుతూనే, అందరి మధ్య కూడా తనకంటూ ఓ ప్రత్యేక ప్రపంచాన్ని నిర్మించుకున్నానని చెప్పుకొచ్చాడు. లాక్‌డౌన్‌లో ఏడాదిన్నర పాటు ఒంటరిగానే బతికానని గుర్తుచేసుకున్నాడు.

PUBLISHED AND OWNER BY LINGALA NARENDER Published at 10-1-1-/A, THRIMURTHY COLONY,PRIYADARSHINI PARK BESIDE,SAROOR NAGAR,RANGAREDDY District TELANGANA - 500035. Printed at SMILYSONLINE 6-7-48,VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District,TELANGANA - 500070. EDITOR LINGALA NARENDER RNI NO. : TGTEL/25/A0357 ,CELL : 9010880040